

ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక

ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలచుకున్న వారు అలాగే ప్రస్తుత చందాదారులకు పేపరు పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ క్రింది ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.

తిరుపతి, చంద్రగిరి, రేణిగుంట	: 99854 38368
చిత్తూరు, పూతలపట్టు, గంగాధర నెల్లూరు	: 99854 10940
పలమనేరు, కుప్పం, పుంగనూరు	: 97036 18724
మదనపల్లి, పీలేరు, తంబళ్ళపల్లి	: 99854 22298
శ్రీకాళహస్తి, పుత్తూరు, నగరి, సత్యవేడు	: 99890 59755

ఆకట్టుకున్న గణపయ్య ఆకారం



కుప్పం, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): బీసీఎన్ విద్యా సంస్థలకు అనుబంధమైన కుప్పం పబ్లిక్ స్కూల్‌లో మంగళవారం వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించారు. గణపతి ఆకారంలో విద్యార్థులను కూర్చుండబెట్టి బొజ్జ గణపతి ఆకారాన్ని ఆవిష్కరింపజేశారు.పాఠశాల చైర్‌పర్సన్ ఎన్.శాంతానాగరాజ్, ప్రధానోపాధ్యాయిని వి.దమయంతి, ఉప ప్రధానోపాధ్యాయిని బి.ప్రియ తదితరులు పాల్గొన్నారు.

చవితి వేడుకలకు కాణిపాకం సిద్ధం

బ్రహ్మోత్సవాలకు రేపు ధ్వజారోహణం

రేపు రాత్రి నుంచి వాహన సేవలు ప్రారంభం



బ్రహ్మోత్సవ అలంకరణలో కాణిపాక ఆలయం, పుష్కరిణి

ఐరాల(కాణిపాకం), ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): స్వయంభు కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి ఆలయం చవితి వేడుకలకు సిద్ధమైంది.ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు నేటినుంచి ప్రారంభం కానున్నాయి.గురువారం ఉదయం ధ్వజారోహణం జరుగుతుంది. రాత్రి హంస వాహన సేవతో వాహన సేవలు ప్రారంభమవుతాయి. 21 రోజుల పాటు నిర్వహించనున్న ఉత్సవాలకు అవసరమైన ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. లడ్డూ ప్రసాదాలను భక్తులు కొనుగోలు చేయడానికి ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశారు.ఆలయానికి విచ్చేసే ప్రతి భక్తుడికీ స్వామి దర్శనం కల్పించేందుకు చర్యలు తీసుకున్నారు.ఇందుకు అవసరమైన క్యూలైన్లను బస్టాండ్ నుంచి ఆలయం దాకా ఏర్పాటు చేశారు. వేకువజాము 3గంటలనుంచే భక్తులకు స్వామి దర్శనం కల్పించనున్నారు. అలాగే భక్తులందరికీ అన్నప్రసాదాల వితరణకు,లడ్డు ప్రసాదం, వడలు అందేలా అవసరమైన ఏర్పాట్లు చేశారు. లడ్డూ ప్రసాదాలను భక్తులు కొనుగోలు చేయడానికి ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశారు. ప్రధాన ఆలయంతో పాటు అనుబంధ ఆలయాలైన వరదరాజ స్వామి, మణికంఠేశ్వర స్వామి ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. వీటితో పాటు ఈవో కార్యాలయం, గణేష్ సదన్, వినాయక సదన్, అన్నదాన కేంద్రం, బస్టాండ్ సర్కిల్, అగరంపల్లె ఆర్చి వరకు విద్యుత్ దీపాలతో అలంకరించారు.ప్రత్యేక రోజుల్లో అధిక సంఖ్యలో విచ్చేసే భక్తుల వాహనాలు నిలపడానికి ప్రత్యేక పార్కింగ్‌ను ఏర్పాటు చేశారు. ప్రత్యేక ఆర్టీసీ బస్సులను కూడా ఏర్పాటు చేసినట్లు ఈవో పెంచల కిషోర్ తెలిపారు.

డీసీసీబీలో అవకతవకలపై విచారణ పూర్తి



● నివేదికను ప్రభుత్వానికి వారంలోగా పంపనున్న కలెక్టర్

చిత్తూరు కలెక్టరేట్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): వైసీపీ పాలనలో చిత్తూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు(డీసీసీబీ)లో చోటు చేసుకున్న అవినీతి, ఆర్థిక అక్రమాలపై విచారణ జరిపిన డీఆర్వో మోహన్‌కుమార్ గతవారం తన నివేదికను కలెక్టర్ సుమిత్ కుమార్‌కు అందించారు. డీసీసీబీలో అక్రమాలకు సంబంధించి గత ఏడాది జూలై 11న డీసీసీబీలో దారుణాలు, జూలై 12న అక్రమాలకు సింగిల్‌విండో శీర్షికన కథనాలు ప్రచురితమయ్యాయి.ఆర్థిక విధ్వంసంపై నవంబరు 13న మరో కథనం వచ్చింది. మరోవైపు మాజీ ఎమ్మెల్సీ టీడీపీ సీనియర్ నేత దొరబాబు గత పాలకవర్గం చేసిన తప్పిదాలపై ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. స్పందించిన ప్రభుత్వం సహకార చట్టం-51 ప్రకారం విచారణ జరిపి నివేదికను పంపాలని కలెక్టర్‌ను ఆదేశించింది. దీంతో విచారణ అధికారిగా డీఆర్వోను మార్చి నెలలో నియమిస్తూ జూలైలోగా నివేదికను ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. డీసీసీబీ ప్రధాన కార్యాలయంలో పలు విడతలుగా వందమందికి పైగా బ్యాంకు అధికారులను, సింగిల్‌విండోల సీఈవోలను, సిబ్బందిని, అప్పటి బ్యాంకు పాలకవర్గ చైర్‌పర్సన్ రెడ్డమ్మతో పాటు డైరెక్టర్లను విచారణకు హాజరుకమ్మని డీఆర్వో నోటీసులు జారీ చేశారు. నోటీసులు అందుకున్న వారందరూ డీఆర్వో ఎదుట హాజరై రాతపూర్వకంగా తమ సంజాయిషీని ఇచ్చారు. వాటన్నింటిని పరిశీలించి డీఆర్వో గత వారం కలెక్టర్‌కు విచారణ నివేదికను అందించారు.ఈ నివేదికను కూలంకుషంగా పరిశీలించి ఫ్యాక్ట్స్ అండ్ ఫైండింగ్స్‌తో తన నివేదికను ప్రభుత్వానికి ఈ వారంలోగా కలెక్టర్ పంపనున్నట్లు తెలిసింది.

వేగంగా హైరోడ్డు విస్తరణ పనులు

చిత్తూరు అర్బన్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): నెల రోజులుగా మందకొడిగా సాగిన హైరోడ్డు విస్తరణ పనులు ఊపందుకున్నాయి. మంగళవారం లక్ష్మీ విష్ణు భవన్ పక్కన ఉన్న దామోదరనాయుడు, జ్ఞానప్రకాష్‌లకు చెందిన భవనాలను అవసరమైన మేరకు తొలగించారు.

AMARA RAJA | ENERGY & MOBILITY

అమరరాజ ఎనర్జీ & మొబిలిటీ లిమిటెడ్
(గతంలో అమరరాజ బ్యాటరీస్ లిమిటెడ్‌గా పిలువబడేది)
CIN: L31402AP1985PLC005305
రిజిస్టర్డు ఆఫీసు: రేణిగుంట- కడప రోడ్, కరకంబాడి, తిరుపతి, ఆంధ్రప్రదేశ్- 517520,
కార్పొరేట్ ఆఫీసు: టెర్మినల్ ఎ, 1-18/1/AMR/NR, నానక్‌రామ్ గూడ, గచ్చిబౌలి, హైదరాబాద్- 500032
ఇమెయిల్ ఐడి: investorservices@amararaja.com వెబ్‌సైట్: www.amararajaeandm.com
ఫోన్: 91 (40) 23139000, ఫ్యాక్స్: 91 (40) 23139001

వాటాదార్లకు నోటీసు

వాస్తవ వాటాల బదిలీ అభ్యర్థన యొక్క పునఃదాఖలు నిమిత్తం ప్రత్యేక ఏర్పాటు

పైన తెలిపిన విషయం మీద 02 జులై 2025 తేదీ నాటి సెబి సర్క్యులర్ నెం. SEBI/HO/MIRSD/MIRSD-PoD/P/CIR/2025/97 ప్రకారం అమరరాజ ఎనర్జీ & మొబిలిటీ లిమిటెడ్‌కి చెందిన వాస్తవ వాటాల బదిలీ డీడ్స్ యొక్క పునఃదాఖలు నిమిత్తం ప్రత్యేక ఏర్పాటు 06 జనవరి 2026 వరకు అందుబాటులో ఉంటుంది.

ఈ సదుపాయం 01 ఏప్రిల్ 2019కు ముందు బదిలీ డీడ్స్ దాఖలు చేసినప్పుడు మాత్రమే ఈ సదుపాయం అందుబాటులో ఉంటుంది మరియు డాక్యుమెంట్లు/ప్రాసెస్‌లో ఏదేని లోపం/ లేదా మరేదేని కారణంగా తిరస్కరించబడతాయి/ తిరిగి పంపబడతాయి/ పరిశీలించబడవు.

ఈ సదుపాయంను మీరు వినియోగించుకోదలిచనట్లయితే, కంపెనీ రిజిస్ట్రార్ అండ్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ (RTA) - మెసర్స్ కామియో కార్పొరేట్ సర్వీసెస్ లిమిటెడ్, (యూనిట్: అమరరాజ ఎనర్జీ & మొబిలిటీ లిమిటెడ్), శ్రీ పి.మురళీధరన్, మేనేజర్, సుబ్రమణ్యన్ బిల్డింగ్, నెం.1, క్లబ్ హౌస్ రోడ్డు, చెన్నై - 600002, ఫోన్: 044-40020700, ఇమెయిల్ ఐడి: investor@cameoindia.com ని సంప్రదించండి. వాటాదార్లు పైన తెలిపిన పోర్టల్: https://wisdom.cameoindia.com లో కూడా డాక్యుమెంట్లను అప్‌లోడ్ చేయవచ్చును, తదుపరిగా, వాటాదార్లు ఏదేని మద్దతు కొరకు investorservices@amararaja.com వద్ద కంపెనీని కూడా సంప్రదించవచ్చును.

బదిలీ కొరకు పునఃదాఖలు చేయబడిన పైన తెలిపిన వాటాలు ఆమోదించబడినచో, డీమ్యాట్ విధానంలో మాత్రమే కంపెనీచే జారీచేయబడతాయి.

తదుపరి సమాచారం కొరకు https://www.sebi.gov.in/legal/circulars/jul-2025/ease-of-doing-investment-special-window-for-re-lodgement-of-transfer-requests-of-physical-shares_94973.html లో సెబి సర్క్యులర్ కొరకు లింక్‌ను చూడవచ్చును.

అమరరాజ ఎనర్జీ & మొబిలిటీ లిమిటెడ్
(గతంలో అమరరాజ బ్యాటరీస్ లిమిటెడ్‌గా పిలువబడేది) తరఫున
ప్రదేశం: హైదరాబాద్ — సం/- వికాస్ సభర్వాల్
తేది: 26 ఆగస్ట్ 2025 — కంపెనీ సెక్రెటరీ & వైస్ ప్రెసిడెంట్ లీగల్

కృష్ణా జలాలతో నిండుతున్న పరమసముద్రం





పరమసముద్రం చెరువులో చేరిన కృష్ణాజలాలు, చెరువు సమీపంలో ప్రవహిస్తున్న హంద్రీ-నీవా కాలువ

కుప్పం, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): కుప్పం పురపాలక సంఘ పరిధిలోని పరమసముద్రం చెరువు కృష్ణా జలాలతో నిండుతోంది. హంద్రీ-నీవా కాలువకు కడప జిల్లా నంద్యాల వద్ద ఈనెల 17వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు కృష్ణా జలాలను విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ ప్రవాహం అప్రతిహతంగా సాగి ఈనెల 23వ తేదీ అర్ధరాత్రి రామకుప్పం మండలం వర్దికుప్పం వద్ద కుప్పం నియోజకవర్గంలో ప్రవేశించింది. శాంతిపురం, గుడుపల్లె మండలాల మీదుగా ప్రవహిస్తూ 25వ తేదీ సాయంత్రానికి జరుగు పంచాయతీ సమీపంలో హంద్రీ నీవా కాలువ ద్వారా కుప్పం మండలంలోకి కృష్ణా జలాలు ప్రవేశించాయి. అదే రోజు రాత్రి సుమారు 8 గంటలనుంచీ హంద్రీ-నీవా కాలువ ఆఖరి మజిలీ అయిన పరమసముద్రం చెరువుకు చేరడం ప్రారంభించాయి. రాత్రి మొత్తం ప్రవహించిన కృష్ణా జలాలతో మంగళవారం సాయంత్రానికి పరమసముద్రం చెరువు సుమారు సగభాగం నిండింది. దీంతో స్థానిక ప్రజలు మంగళవారం పెద్దయెత్తున చెరువు వద్దకు చేరుకుని గంగమ్మకు జలహారతి పట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నందుకు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. ఇదే తీరున, ఇదే వేగంతో కృష్ణా జలాలు ప్రవహిస్తే పరమసముద్రం చెరువే కాక, దాని కింద ఉన్న నియోజకవర్గంలోని సగానికి పైగా చెరువులు నిండే అవకాశం ఉంది. కుప్పం, పలమనేరు నియోజకవర్గాల్లో 110 చెరువులు హంద్రీ-నీవా కాలువ ద్వారా నింపడం ప్రాజెక్టులో భాగమైన విషయం తెలిసిందే. అయితే ఆయా చెరువులకు సప్లయ్ ఛానళ్లను మరమ్మతు చేసే పని మిగిలి ఉండడంతోపాటు హంద్రీ-నీవా కాలువ మధ్యలో అక్కడక్కడా తీయకుండా వదిలేసిన కాంక్రీటు గుట్టలు, పొదలు వంటివి అడ్డంకిగా ఉంటున్నాయి. ఈ అడ్డంకులను తొలగించి సప్లయ్ ఛానళ్లను పూర్తిస్థాయిలో మరమ్మతు చేస్తే హంద్రీ-నీవా కాలువ ద్వారా నిర్దేశిత చెరువులు పూర్తి స్థాయిలో నిండే అవకాశం ఉంది. ఇదే జరిగితే కుప్పం, పలమనేరు నియోజకవర్గంలోని 6300 ఎకరాల ఆయకట్టు నేరుగా సాగులోకి వస్తుంది. కుప్పం నియోజకవర్గంలోని రామకుప్పం మండలంలో 514.36 ఎకరాలు, శాంతిపురం మండలంలో 110.17, కుప్పం మండలంలో 1274, గుడుపల్లె మండలంలో 796 ఎకరాలకు నేరుగా సాగునీటి వసతి లభిస్తుంది.అలాగే పలమనేరు నియోజకవర్గంలోని పెద్దపంజాణి మండలంలో 881.25 ఎకరాలు, గంగవరం మండలంలో 243.20, బైరెడ్డిపల్లె మండలంలో 529.11, వి.కోట మండలంలో 951.24 ఎకరాలకు కృష్ణా జలాలు అందుబాటులోకి వస్తాయి. పరోక్షంగా మరికొన్ని చెరువులకు నీటి వసతి లభించి తద్వారా మరికొన్ని వేల ఎకరాలు సాగులోకి వచ్చే అవకాశం ఉంది.

CTBTA
DATE 27-08-2025
TODAY'S LIVE BIRDS & CHICKEN PRICES
CHITTOOR TIRUPATI BROILER TRADERS ASSOCIATION

టుడే సప్లై రేట్	103/-	డ్రెస్డ్ స్కిన్‌తో	190/-
రిటైల్ లైవ్ బర్డ్	128/-	స్కిన్‌లెస్	215/-



లబ్ధిదారులకు తెలియకుండానే నిధుల స్వాహా

● మరుగుదొడ్ల నిర్మాణంలో అవకతవకలపై డీఎల్డీవో విచారణ



లబ్ధిదారులను విచారిస్తున్న డీఎల్డీవో రవికుమార్

కల్లూరు, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): ఆరుబయట మల, మూత్ర విసర్జన లేకుండా చేయాలనే ఉద్దేశంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన స్వచ్ఛభారత్ కార్యక్రమానికి కొందరు అధికారులు తూట్లు పొడిచారు. నిర్మాణం ఒకరిదైతే మరొకరి బ్యాంకు ఖాతాకు నగదు బదిలీ చేశారు.పులిచెర్ల మండలం కల్లూరులో 2018వ సంవత్సరంలో వందల సంఖ్యలో మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టగా కొన్నింటి బిల్లుల చెల్లింపులో అవకతవకలు జరగడంతో 51మంది లబ్ధిదారులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో విచారణ చేపట్టారు. అప్పట్లో కొందరిపై కల్లూరు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో వారం క్రితం మరుగుదొడ్ల లబ్ధిదారులకు నోటీసులు ఇవ్వడంతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. 51మంది లబ్ధిదారులకు నోటీసులు ఇవ్వాల్సి ఉన్నా 26 మంది లబ్ధిదారులకు మాత్రమే విచారణకు హాజరుకావాలని నోటీసులు ఇచ్చారు. మంగళవారం కల్లూరు సచివాలయంలో డీఎల్‌డీవో రవికుమార్ విచారణ చేపట్టగా 19మంది మరుగుదొడ్ల లబ్ధిదారులు హాజరయ్యారు.ఇందులో 15మంది లబ్ధిదారులు మరుగుదొడ్లు నిర్మించుకున్నా తమకు ఎలాంటి నగదు బ్యాంకు ఖాతాలో జమకాలేదని స్పష్టం చేశారు. మిగిలిన నలుగురిలో ఇద్దరు పాక్షికంగా నగదు చేరిందని, మరో ఇద్దరు తమకు పూర్తిగా నగదు చేరిందని తెలిపారు.కల్లూరులో చేపట్టిన మరుగుదొడ్ల నిర్మాణ బిల్లుల చెల్లింపులో అవకతవకలు జరిగాయనే విషయంపై పంచాయతీ రాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు విచారణ చేపట్టామని డీఎల్డీవో రవికుమార్ తెలిపారు. విచారణలో పాల్గొన్న అధిక శాతం మంది మరుగుదొడ్ల లబ్ధిదారులు తమకు నగదు జమకాలేదని తెలిపారన్నారు. విచారణ పూర్తి వివరాలను కమిషనర్‌కు పంపడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ విచారణలో ఎంపీడీవో రాజశేఖర బాబు, జడ్పీ కార్యాలయ ఏవో ఎస్ఎన్ ఆలీ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ భుజంగరావు, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

AMARA RAJA | ENERGY & MOBILITY

అమరరాజ ఎనర్జీ & మొబిలిటీ లిమిటెడ్
(గతంలో అమరరాజ బ్యాటరీస్ లిమిటెడ్‌గా పిలువబడేది)
CIN: L31402AP1985PLC005305
రిజిస్టర్డు ఆఫీసు: రేణిగుంట- కడప రోడ్, కరకంబాడి, తిరుపతి, ఆంధ్రప్రదేశ్- 517520,
కార్పొరేట్ ఆఫీసు: టెర్మినల్ ఎ, 1-18/1/AMR/NR, నానక్‌రామ్ గూడ, గచ్చిబౌలి, హైదరాబాద్- 500032
ఇమెయిల్ ఐడి: investorservices@amararaja.com వెబ్‌సైట్: www.amararajaeandm.com
ఫోన్: 91 (40) 23139000, ఫ్యాక్స్: 91 (40) 23139001

వాటాదార్లకు నోటీసు

100 రోజుల కార్యక్రమం - "సక్షం నివేశక్" -వాటాదారుల కేవైసీ మరియు ఇతర అనుబంధ సమాచారాన్ని తాజాగా ఉంచుట మరియు వారికి చెల్లించని/ఎవరూ కోరని డివిడెండ్లను ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ మరియు ప్రొటెక్షన్ ఫండ్ ('IEPF') కు బదిలీ చేయకుండా నిరోధించుటకు

ప్రియమైన వాటాదారులారా,

మినిస్ట్రీ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ (ఎంసిఎ) వారి లేఖ తేది జులై 16, 2025 ప్రకారంగా, కంపెనీవారు ప్రారంభించిన 100 రోజుల కార్యక్రమం -"సక్షం నివేశక్" నవంబరు 6, 2025 వరకు కొనసాగుతుంది. ఆర్థిక సంవత్సరాలు 2017-2018 (ఫైనల్‌డివిడెండ్) నుంచి 2023-24 వరకు తమ డివిడెండ్లను క్లెయిం చేయని లేదా కంపెనీ రిజిస్ట్రార్ అండ్ ట్రాన్స్‌ఫర్ ఏజంట్ (ఆర్‌టిఎ) అనగా కామియో కార్పొరేట్ సర్వీసెస్ లిమిటెడ్‌తో తమ కేవైసీ మరియు నామినేషన్ వివరాలను నవీకరించని వాటాదారులకోసం ఈ కార్యక్రమం ప్రారంభించబడింది.

తదనుగుణంగా, సంబంధిత వాటాదారులు, కంపెనీ వారి ఆర్‌టిఎ -కామియో కార్పొరేట్ సర్వీసెస్ లిమిటెడ్ (యూనిట్: అమరరాజ ఎనర్జీ & మొబిలిటి లిమిటెడ్), శ్రీ పి.మురళీధరన్, మేనేజర్, సుబ్రమణియన్ బిల్డింగ్, నం.1, క్లబ్ హౌస్ రోడ్, చెన్నై-600002ను సంప్రదించవచ్చును. ఇ-మెయిల్ investor@cameoindia.com, వాటాదారులు తమ డాక్యుమెంట్లను పోర్టలు https://wisdom.cameoindia.com/ లో అప్‌లోడ్ చేయవచ్చును. వాటాదారులు ఇతర ఏదైనా అదనపు సహాయం కొరకు కంపెనీని investorservices@amararaja.com ను కూడా సంప్రదించవచ్చును. వాటాదారులు మరి ఇంకనూ గమనించాల్సింది ఏమంటే, వారు తమ కేవైసి, బ్యాంకు మాండేట్స్, నామిని మరియు కాంటాక్టు సమాచారాన్ని తాజాగా ఉంచడానికి ప్రత్యేకంగా ఈ కార్యక్రమం ప్రారంభించబడింది. తమ వాటాలు IEPFA కు బదిలీ కాకుండా నిరోధించడానికి, పైన తెలిపిన ఆర్థిక సంవత్సరాలకు చెందిన తమ డివిడెండ్లను వాటాదారులు క్లెయిం చేయవచ్చు కూడా.

అమరరాజ ఎనర్జీ & మొబిలిటీ లిమిటెడ్
(గతంలో అమరరాజ బ్యాటరీస్ లిమిటెడ్‌గా పిలువబడేది) తరఫున
స్థలం: హైదరాబాద్ — సం/- వికాస్ సభర్వాల్
తేది: ఆగస్టు 26, 2025 — కంపెనీ సెక్రెటరీ & వైస్ ప్రెసిడెంట్, లీగల్

శ్రీ శ్రీనివాస MPHW (F) ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్
ఆర్.వి.ఎస్.నగర్, తిరుపతిరోడ్డు, చిత్తూరు
ANM / MPHW Training కోర్సుకు సువర్ణవకాశం
కాలపరిమితి 2 సంవత్సరములు మాత్రమే
అర్హులు : ఇంటర్మీడియట్ ఏదైనా గ్రూపు నందు పాస్ అయిన వారు మరియు / APOSS / ఇంటర్ ఒకేషనల్ (10+2) పాస్‌అయిన వారు ఎస్సీ/ఎస్టీ/బీసీ మరియు మైనార్టీ విద్యార్థినులు
వయస్సు : 17 సంవత్సరముల నుండి 35 సంవత్సరముల వరకు
గమనిక : అర్హులైన విద్యార్థినులు టెన్త్ మరియు ఇంటర్ పాసైన సర్టిఫికెట్లు మరియు బయోడేటా పై అడ్రస్‌కు పోస్ట్ ద్వారా పంపగలరు.
హాస్టల్ వసతి కల్పించబడును
పూర్తి వివరాలకు ఈ సెల్ నెంబరును సంప్రదించండి - 8309836927



'వినాయక' సందడి

నగరంలో మంగళవారం ఎక్కడ చూసినా గణనాథుడి వేడుకల కోలాహలం కనిపించింది. విగ్రహాల కొనుగోలు, తరలింపు హడావిడి జాతరను తలపించింది. ముఖ్యంగా మంగళంలోని వినాయక విగ్రహాలను విక్రయించే బొమ్మలక్వార్టర్స్ ప్రాంతంలో చవితి కళ ప్రస్ఫుటమైంది. మూడు వీధుల దుకాణాల్లో కొనుగోలుదారుల జోరు ఉత్సవ సందడికి అద్దం పట్టింది. కొద్ది గంటల్లో చవితి సమీపించనుండటంతో నిర్వాహకులు వడివడిగా విగ్రహాలను మండపాలకు చేర్చి కొలువుదీర్చే పనిలో మునిగిపోయారు. వివిధ ఆకృతుల్లో ఆకర్షణీయంగా రూపుదిద్దుకున్న విగ్రహాల్లో సింహభాగం అమ్ముడుపోవడంతో తయారీదారులు ఆనందం వ్యక్తం చేశారు. తిరుపతి, శెట్టిపల్లి, రేణిగుంట, కరకంబాడీ మీదుగా విగ్రహాలను తరలిస్తూ వాహనాలు క్యూకట్టాయి.

- తిరుపతి అర్బన్, ఆంధ్రజ్యోతి



మంగళవారం సాయంత్రం తిరుపతి గాంధీ రోడ్డులో రద్దీ












వినాయక విగ్రహాలకు ఫైనల్ టచ్

విగ్రహాల తరలింపు



సర్వదర్శనానికి 8 గంటలు



తిరుమల వేంకటేశ్వరస్వామి దర్శనానికి 8 గంటల సమయం పడుతోంది. మంగళవారం సాయంత్రం 5 గంటల వరకు ఉన్న సమాచారం మేరకు వైకుంఠం క్యూకాంప్లెక్స్2లో 9 కంపార్టుమెంట్లలో సర్వదర్శన భక్తులు, వైకుంఠం క్యూకాంప్లెక్స్1లో 5 కంపార్టుమెంట్లలో టైంస్లాట్ భక్తులు వేచి ఉన్నారు.

ఆదివారం హుండీ ఆదాయం: రూ.4.07 కోట్లు

సోమవారం శ్రీవారిని దర్శించుకున్న భక్తులు: 67,767

తలనీలాలు సమర్పించినవారు: 25,852

తిరుమలలో ప్రముఖులు



తిలక్ వర్మ - వెంకీ కుడుముల, మల్లాది వశిష్ట - గంగై అమరన్

తిరుమల, ఆగస్టు26(ఆంధ్రజ్యోతి): తిరుమల శ్రీవారిని మంగళవారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. వారిలో.. ఇండియన్ క్రికెటర్ తిలక్ వర్మ, సినీ దర్శకులు వెంకీ కుడుముల, మల్లాది వశిష్ట, సంగీత దర్శకుడు గంగై అమరన్ ఉన్నారు. అలాగే బీఏపీఎస్ సామి నారాయణ్ సంస్థకు చెందిన సాధు బ్రహ్మవిహారి స్వామిజీ 70 మంది శిష్య బృందంతో శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనం అనంతరం శ్రీవారి పుష్కరిణికి చేరుకుని ధ్యానం చేశారు.



శ్రీవారి పుష్కరిణిలో శిష్య బృందంతో బ్రహ్మవిహారి స్వామిజీ

తిరుమలలో కూలిన చెట్టు

● సెక్యూరిటీ గార్డుకు గాయాలు



తిరుమల, ఆగస్టు26(ఆంధ్రజ్యోతి): తిరుమలలో మంగళవారం ఉదయం ఓ భారీ వృక్షం కూలడంతో సెక్యూరిటీ గార్డు గాయపడ్డాడు. ఎంబీసీ 34 వద్ద గాలికి చెట్టుకూలడంతో బైక్‌పై వెళుతున్న టీటీడీ సెక్యూరిటీ గార్డు చంద్రశేఖర్ రెడ్డి గాయపడ్డాడు. ఆయనను అశ్విని ఆస్పత్రికి తరలించారు.

మొదటిఘాట్‌లో ఊడిన బస్సు చక్రం

● ప్రమాణికులు సురక్షితం



తిరుమల, ఆగస్టు26(ఆంధ్రజ్యోతి): తిరుమల మొదటి ఘాట్‌రోడ్డులో మంగళవారం ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురైంది. 25 మంది ప్రయాణికులతో తిరుపతికి బయలుదేరిన బస్సు 55వ మలుపు వద్ద మెయిన్ రాడ్డు నుంచి చక్రం విడిపోయి కిందకు వంగిపోయింది. డ్రైవర్ అప్రమత్తమై బ్రేకులు వేయడంతో ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు.

డ్యూటీ అయ్యాక కిందకు దిగేయాల్సిందే!

● హోటళ్లు, దుకాణాల్లోని కార్మికులను ఆదేశించిన పోలీసులు



హాకర్లు, కార్మికులు, యాచకులను తిరుపతికి తరలిస్తున్న పోలీసులు

తిరుమల, ఆగస్టు26(ఆంధ్రజ్యోతి): తిరుమలలో దుకాణాలు, హోటళ్లు, టీ దుకాణాల్లో పనిచేసే కార్మికులు వారి విధులు పూర్తికాగానే తిరుపతికి వెళ్లిపోవాలని పోలీసులు ఆదేశించారు. ఈ బాధ్యతను యజమానులే తీసుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ఆదేశాలతో టీటీడీ విజిలెన్స్, తిరుమల పోలీసులు మంగళవారం పలు ప్రదేశాల్లో తనిఖీలు చేసిన తర్వాత ఈ సూచనలు చేశారు. సాధారణ భక్తుల కోసం తిరుమలలో ఏర్పాటు చేసిన వసతి సముదాయాలు, షెడ్లలో కార్మికులు ఉండడాన్ని పోలీసులు గుర్తించారు. అనధికారికంగా 75 మంది హాకర్లు, కార్మికులు, యాచకులు ఇలా ఉంటున్నారని గుర్తించి ఈ ఆదేశాలు జారీ చేశారు. వారిని తిరుమల నుంచి తిరుపతికి తరలించారు.

మట్టితో గణపతులు.. చిట్టి చేతుల అద్భుతం

తిరుపతి(కల్చరల్), ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): ఒకరు కాదు.. ఇద్దరు కాదు.. వందల మంది చిన్నారులు తమ చేతులతో మట్టి గణపతి రూపాలను అద్భుతంగా తీర్చిదిద్ది ఆశ్చర్యపరిచారు. వరసిద్ధి వినాయక మహోత్సవ కమిటీ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమల తయారీపై పాఠశాల విద్యార్థులకు ఎస్జీఎస్ కళాశాల ప్రాంగణంలో మంగళవారం పోటీలు నిర్వహించారు. నగరంలోని పలు పాఠశాలలకు చెందిన సుమారు 700 మంది విద్యార్థినీ విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఉత్సవ కమిటీ పంపిణీ చేసిన మట్టి ముద్దలతో రకరకాల రూపాలతో గణపతి ప్రతిమలు దర్శనమిచ్చాయి. ఈ మట్టి ప్రతిమలను పరిశీలించి విద్యార్థులను నగర పాలక సంస్థ కమిషనర్ మౌర్య అభినందించారు. విజేతలకు ప్రశంసాపత్రాలను, మొక్కలను పంపిణీ చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ మట్టి వినాయకులను పూజించి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.వినాయక సాగర్‌లో నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, అధికారులు సూచించిన మార్గాల్లో తరలివచ్చి నిమజ్జనాన్ని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాసులు, టీటీడీ బోర్డు సభ్యులు భానుప్రకాష్‌రెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు గుండాల గోపీనాథ్‌రెడ్డి, నవీన్‌కుమార్‌రెడ్డి, చెన్నం నవీన్, ఎస్వీఎం వెంకటేష్, కరాటి శ్రీనివాస్, సుబ్రమణ్యంరెడ్డి, చెంగారెడ్డి, వాసు, గోపి, ప్రసాద్, డీపీ ఆనంద్, డాక్టర్ నరేష్, నాగేశ్వరరావు, రఘురామిరెడ్డి, చంద్ర తదితరులు పాల్గొన్నారు.



ఫీల్డ్ అసిస్టెంట్ డిస్మిస్

కోట, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): కోట ఫీల్డ్ అసిస్టెంట్ పద్మమ్మను డిస్మిస్ చేస్తూ డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల ఆమెను పలు ఆరోపణలతో మండల అధికారులు విధుల నుంచి పాక్షికంగా తప్పించారు. మంగళవారం పూర్తిగా తొలగిస్తూ డ్వామా పీడీ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంపీడీవో వేణు తెలిపారు.

చీటింగ్ కేసులో జర్నలిస్టు అరెస్టు

తిరుపతి(నేరవిభాగం), ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): తిరుపతిలోని రమాదేవి ఆసుపత్రి పరిపాలనా అధికారి, సూరింటెండెంట్‌ను బెదిరించి డబ్బులు డిమాండ్ చేసిన ఘటనలో పరారీలో వున్న జర్నలిస్టు మాచర్ల శ్రీనివాసులను అరెస్టు చేసినట్లు తిరుపతి వెస్ట్ సీఐ మురళీమోహన్ మంగళవారం తెలిపారు. ఇతడిపై అలిపిరి పోలీసుస్టేషన్‌లో మరో కేసు నమోదై వున్న విషయం విదితమే. దీంతో అతడి కోసం దాదాపు నాలుగు బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. తిరుపతి, విజయవాడ, నెల్లూరు, కడప తదితర ప్రాంతాల్లో గాలించారు. మంగళవారం తిరుపతిలోని స్నేహితుల ఇంటి వద్ద ఉన్నట్లు తెలిసి సీఐ మురళీమోహన్ అతడిని అదుపులోకితీసుకుని అరెస్టు చేశారు. న్యాయమూర్తి ఎదుట హాజరుపరచగా, 14 రోజులు రిమాండ్ విధించినట్లు సీఐ చెప్పారు.

ప్రమాదం సంభవిస్తే బాధ్యత ఎవరిది?

● మఠం భవనం కూల్చివేయండి

● ఏపీ సాధు పరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి



తిరుపతి(కల్చరల్), ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): శిథిలావస్థలోనున్న పురాతన మఠం భవనం కూలిపోయి ప్రమాదం సంభవిస్తే బాధ్యత ఎవరు తీసుకుంటారని ఏపీ సాధు పరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి ప్రశ్నించారు. ఐఐటీ నిపుణులు సూచించిన మేరకు ఈ భవనాన్ని కూల్చివేయాలని డిమాండు చేశారు. తిరుపతి నగరం గాంధీరోడ్డులోని హథీరాంజీ మఠం భవనాలను మంగళవారం స్వామీజీలు, హిందూ సంఘాల నాయకులతో కలిసి పరిశీలించిన ఆయన మీడియాతో మాట్లాడారు. నాటి ప్రతిపాదనలకు అనుగుణంగా భవనం కూల్చడానికి టెండర్లు కూడా నిర్వహించిన విషయాన్ని గుర్తుచేశారు. అయితే స్వార్థ రాజకీయాలు ప్రవేశించి శిథిలావస్థకు చేరుకున్న ఈ భవనాన్ని కూల్చకూడదని కలెక్టర్‌పై ఒత్తిడి తెస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. దాని కోసం ఈ మఠం భవనాల విషయంలో సాగదీత కొనసాగిస్తున్నారని చెప్పారు. కూల్చకూడదనే అభిప్రాయం ఉంటే అధికారులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఈ భవనంలో నెల రోజులు ఉండడం ద్వారా ప్రమాదం లేదని నిరూపించాలని సూచించారు. కలెక్టర్ స్పందించి రాజకీయాలకు అతీతంగా భవన శిథిల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రమాదం సంభవించక ముందే భవనాన్ని కూల్చివేయాలని కోరారు. భవనం గదుల్లో ఉండే దుకాణదారులు నష్టపోకుండా న్యాయం చేయాలన్నారు. ఏపీ సాధు పరిషత్ గౌరవ అధ్యక్షులు అట్లూరి నారాయణరావు, శివానంద స్వామి, తుమ్మ ఓంకార్, రమాదేవి,జెన్ కిరణ్,నీలకంఠ, చంద్రమౌళి,సురేష్ నాయక్, పుష్పలత, వెంకటేష్, సుధాకర్ చౌదరి,హిందూ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

1 నుంచి తిరుపతి-మదనపల్లి నడుమ ప్రత్యేక రైలు

తిరుపతి, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని సెప్టెంబరు1 నుంచి 30వ తేది వరకు ప్యాసింజర్ రైలును నడుపుతున్నట్లు దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్‌వో ఎ.శ్రీధర్ తెలిపారు. తిరుపతిలో ఈ ప్రత్యేక రైలు(07262) ఉదయం 4.10 గంటలకు బయలుదేరి 7.15 గంటలకు మదనపల్లిరోడ్డు రైల్వే స్టేషన్‌కు చేరుకొంటుంది. తిరిగి మదనపల్లిరోడ్డు స్టేషన్‌లో ఈ ప్రత్యేక రైలు(07261) మధ్యాహ్నం 3 గంటలకు బయలుదేరి సాయంత్రం 6 గంటలకు తిరుపతికి చేరుకొంటుంది. ఈ ప్రత్యేక రైలు తిరుపతి నుంచి పాకాల, పీలేరు, కలికిరి స్టేషన్ల మీదుగా మదనపల్లిరోడ్డు స్టేషన్ వరకు రాకపోకలు సాగిస్తుంది.

● తిరుపతి-మన్నార్‌గుడి పామని ఎక్స్‌ప్రెస్‌కు రెండు ఏసీ కోచ్‌లు

తిరుపతి-మన్నార్‌గుడి మధ్య రాకపోకలు నిర్వహించే పామని ఎక్స్‌ప్రెస్‌కు సెప్టెంబరు 4, 5 తేదీల్లో రెండు ఏసీ చైర్ కార్ కోచ్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు సీపీఆర్‌వో తెలిపారు.

ముగిసిన అమరావతి ఛాంపియన్‌షిప్ పోటీలు

● పది క్రీడాంశాల్లో విన్నర్స్, రన్నర్స్‌కు సర్టిఫికెట్ల ప్రదానం



క్రీడాకారులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న కలెక్టర్ వెంకటేశ్వర్

తిరుపతి(క్రీడలు), ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): తిరుపతిలో మూడు రోజులపాటు నిర్వహించిన అమరావతి ఛాంపియన్‌షిప్ కప్ రాష్ట్రస్థాయి పోటీలు మంగళవారం ముగిశాయి. పది క్రీడాంశాల్లో జరిగిన పోటీల్లో విన్నర్స్, రన్నర్స్‌కు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈనెల 29న విశాఖలో జరిగే జాతీయ క్రీడా దినోత్సవంలో విజేతలకు సీఎం చంద్రబాబు చేతుల మీదుగా పతకాలు ప్రదానం చేయనున్నారు. ముగింపు కార్యక్రమంలో తిరుపతి కలెక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ.. అతి తక్కువ సమయంలో ఛాలెంజ్‌గా తీసుకొని మూడు రోజులుగా రాష్ట్రస్థాయి పోటీలు దిగ్విజయంగా నిర్వహించామన్నారు. ఈ పోటీల్లో విజేతలు ఒలింపిక్, కామన్‌వెల్త్, ఏసియన్ గేమ్స్‌లో రాణించి దేశం గర్వించేలా పతకాలు సాధించాలని కోరారు. నాలుగు జోన్ల నుంచి వచ్చిన క్రీడాకారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారని, ఎస్వీయూ, మహిళా వర్శిటీలలో బస ఏర్పాటు చేశామన్నారు. రవాణా, ఇతర ఏర్పాట్లు కల్పించడంతో ఎక్కడా లోటుపాట్లు, ఫిర్యాదులు అందలేదన్నారు. తిరుపతిలో మరింత పెద్దస్థాయిలో క్రీడలు నిర్వహించుకునే అవకాశం ఈ పోటీల ద్వారా నిరూపితమైందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనరు మౌర్య, శాప్ డైరెక్టర్లు రజని, సంతోష్, అధికారులు కోటేశ్వరరావు, శశిధర్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



ఆర్చరీకి సంబంధించి ఫైనల్స్‌లో తలపడుతున్న క్రీడాకారులు

జిల్లాల వారీగా విన్నర్స్, రన్నర్స్ వివరాలిలా..

హాకీ: పురుష విభాగంలో తిరుపతి, కాకినాడ.. మహిళా విభాగంలో అనకాపల్లి, కాకినాడ జిల్లాలు విన్నర్స్, రన్నర్స్‌గా నిలిచాయి.

అథ్లెటిక్స్: పురుష విభాగంలో శ్రీకాకుళం, కాకినాడ, పల్నాడు, కడప విన్నర్స్‌గాను.. అల్లూరి సీతారామరాజు (ఏఎస్ఆర్), పల్నాడు, కడప రన్నర్స్‌గా నిలిచాయి. మహిళా విభాగంలో విజయనగరం, అనకాపల్లి, కడప విన్నర్స్‌గాను.. విజయనగరం, కాకినాడ, గుంటూరు, కడప రన్నర్స్‌గా నిలిచాయి.

షటిల్ బ్యాడ్మింటన్: పురుష విభాగంలో సింగిల్స్, డబుల్స్ రెండింటిలోనూ కోనసీమ విన్నర్స్‌గా.. సింగిల్స్‌లో ఎన్టీఆర్, డబుల్స్‌లో పశ్చిమగోదావరి రన్నర్స్‌గా నిలిచాయి. మహిళా విభాగంలో సింగిల్స్, డబుల్స్ రెండింటిలోనూ విన్నర్స్‌గా ఎన్టీఆర్ జిల్లా నిలవగా.. రన్నర్స్‌గా సింగిల్స్‌లో కడప, డబుల్స్‌లో ఎన్టీఆర్ నిలిచాయి.

బాస్కెట్‌బాల్: పురుష విభాగంలో చిత్తూరు, కడప.. మహిళా విభాగంలో ఏలూరు, వైజాగ్ విన్నర్స్, రన్నర్స్‌గా నిలిచాయి.

బాక్సింగ్: పురుష విభాగంలో విన్నర్స్‌గా వైజాగ్, శ్రీకాకుళం, ఎన్టీఆర్, గుంటూరు, తిరుపతి.. రన్నర్స్‌గా తిరుపతి, అనంతపురం, కర్నూలు, ఉభయ గోదావరి జిల్లాలు, కోనసీమ, కాకినాడ, ఎన్టీఆర్, శ్రీకాకుళం నిలిచాయి. మహిళా విభాగంలో విన్నర్స్‌గా వైజాగ్, అనకాపల్లి, రన్నర్స్‌గా ఉభయగోదావరి, తిరుపతి, అనంతపురం, ఎన్టీఆర్ జిల్లాలు ఉన్నాయి.

కబడ్డీ: పురుష విభాగంలో కాకినాడ గెలుపొందగా.. అనంతపురం రెండో స్థానంలో నిలిచింది. మహిళా విభాగంలో విన్నర్స్ ఎన్టీఆర్, రన్నర్స్ శ్రీకాకుళం జిల్లాలు

ఖో-ఖో: పురుష విభాగంలో విన్నర్స్ గుంటూరు, రన్నర్స్ వైజాగ్. మహిళా విభాగంలో విన్నర్స్ కాకినాడ, రన్నర్స్ వైజాగ్

వాలీబాల్ : పురుష విభాగంలో విన్నర్స్ మన్యం, రన్నర్స్ తిరుపతి. మహిళా విభాగంలో విన్నర్స్ ఎన్టీఆర్, రన్నర్స్ వైజాగ్

వెయిట్ లిఫ్టింగ్ : పురుష విభాగంలో విన్నర్స్ వైజాగ్, అనకాపల్లి, కడప, గుంటూరు, వైజాగ్, గుంటూరు, బాపట్ల, పశ్చిమగోదావరి, కడప, కర్నూల్. మహిళా విభాగంలో విన్నర్స్ కాకినాడ, రన్నర్స్ వైజాగ్.

ఆర్చరీ: పురుష విభాగంలో విన్నర్స్ తిరుపతి, గుంటూరు.. రన్నర్స్ గుంటూరు, కాకినాడ, తిరుపతి. మహిళా విభాగంలో విన్నర్స్ వైజాగ్, కాకినాడ, గుంటూరు.. రన్నర్స్ తిరుపతి, గుంటూరు.

టీడీపీ అధ్యక్ష పదవికి పెరిగిన పోటీ

● నరసింహ యాదవ్ కొనసాగితే అభ్యంతరం లేదన్న మెజారిటీ నేతలు

● కానిపక్షంలో శ్రీధర్ వర్మకు అవకాశమివ్వాలని అత్యధికుల సూచన ● రేసులో మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ సహా పలువురు నేతలు

తిరుపతి, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): తిరుపతి పార్లమెంటు టీడీపీ అధ్యక్ష పదవికి పోటీ పెరిగిపోయింది. రేణిగుంటలోని వై కన్వెన్షన్ హాలులో మంగళవారం జరిగిన టీడీపీ పార్లమెంటు విస్తృత స్థాయి సమావేశంలో త్రీ మెన్ కమిటీ సభ్యులైన మంత్రి సవిత, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు, బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ బుచ్చి రాం ప్రసాద్ పాల్గొన్నారు. వివిధ పదవులకు నాయకుల అభిప్రాయాలను సేకరించారు. ఆశావహుల నుంచి దరఖాస్తులు, వినతి పత్రాలు, సిఫారసు లేఖలు స్వీకరించారు. ప్రస్తుత పార్లమెంటు కమిటీ అధ్యక్షుడు నరసింహ యాదవ్‌ను కొనసాగించాలని అధిష్ఠానం భావిస్తే అభ్యంతరం లేదని ఎక్కువ మంది నేతలు అభిప్రాయపడ్డారు. ఆ పదవిలో ఆయన పనితీరు పట్ల కూడా పలువురు సంతృప్తి వ్యక్తం చేశారు. వెంకటగిరి, గూడూరు, సూళ్ళూరుపేట ఎమ్మెల్యేలు కురుగొండ్ల రామకృష్ణ, పాశం సునీల్ కుమార్, డాక్టర్ విజయశ్రీతో పాటు సత్యవేడు ఇంఛార్జి శంకర్‌రెడ్డి కూడా నరసింహ యాదవ్ కొనసాగింపునకు మద్దతు పలికారు. ఒకవేళ ఆయన్ను మార్చాలని నిర్ణయించే పక్షంలో శ్రీధర్ వర్మకు అధ్యక్ష పదవి కేటాయించాలని అత్యధిక నేతలు సూచించారు. ఆశావహులలో యువకుడు కావడం, చురుగ్గా పనిచేస్తుండం, జిల్లావ్యాప్తంగా పార్టీ శ్రేణులతో పరిచయాలు కలిగివుండడం, ఎమ్మెల్యేలతో సత్సంబంధాలు కలిగి సమన్వయం చేసుకోగలిగిన పరిస్థితి ఉందంటూ అనుకూలతలను వారు ప్రస్తావించారు. మరోవైపు శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు, ప్రస్తుత ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్‌రెడ్డి కూడా తమకు అవకాశం కల్పించాలని కోరారు. పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం అనారోగ్యంతో సమావేశానికి రాకపోయినప్పటికీ తన ప్రతిపాదనలను త్రీ మెన్ కమిటీకి పంపించారు. సత్యవేడు నియోజకవర్గం పిచ్చాటూరు నుంచీ సతీష్ నాయుడు, శ్రీకాళహస్తి నుంచీ గురవారెడ్డి, తిరుపతిలో సీనియర్ నేత సూరా సుధాకర్‌రెడ్డి, బుల్లెట్ రమణ, దంపూరి భాస్కర్ యాదవ్, మబ్బు దేవనారాయణరెడ్డి, పుష్పావతి యాదవ్ తదితరుల పేర్లు కూడా అధ్యక్ష పదవికి పరిశీలించాలంటూ త్రీ మెన్ కమిటీకి ప్రతిపాదనలు అందాయి. వీరిలో ఎస్సీవీ నాయుడు ప్రజా బలం, అర్థబలం, రాజకీయ అనుభవం కలిగిన నాయకుడైనప్పటికీ వయసు ప్రతిబంధకం అవుతున్నట్టు సమాచారం. తిరుపతి సీనియర్ నేత సూరా సుధాకర్‌రెడ్డి విషయంలోనూ అదే పరిస్థితి వున్నట్టు తెలుస్తోంది. కాగా త్రీ మెన్ కమిటీ మొత్తంగా తమకందిన దరఖాస్తులను, ప్రతిపాదనలను, సిఫారసులను అధిష్ఠానానికి పంపించింది.

ఏటా డీఎస్సీ నిర్వహిస్తాం

ఎమ్మెల్యే అమరనాథరెడ్డి



పలమనేరు, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి) : నిరుద్యోగ యువతకు ఎన్నికల ముందు మాట ఇచ్చిన ప్రకారం 16347 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహించామని పలమనేరు ఎమ్మెల్యే అమర నాథరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ ఈడబ్ల్యూఎస్, దివ్యాంగ అభ్యర్థులకు వయస్సు మినహాయింపు ఇచ్చి వారికి అండగా నిలిచామని పేర్కొన్నారు. ఇక ప్రతిఏటా మెగా డీఎస్సీ నిర్వహించి యువ ఉపాధ్యాయులతో విద్యారంగాన్ని దేశంలోనే తొలిస్థానంలో నిలబెడతామని స్పష్టంచేశారు. యువత బాగుపడటం ఇష్టంలేని జగన్మోహన్‌రెడ్డి మెగా డీఎస్సీని అడ్డుకునేందుకు 24కేసులు వేయించారని ఆరోపించారు. వాటన్నింటిని అధిగమించి మెగా డీఎస్సీ ప్రక్రియను పూర్తిచేసిన ఘనత విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌కే దక్కుతుందని తెలియజేశారు. చంద్రబాబు తన 14 ఏళ్ల ముఖ్యమంత్రి హోదాలో లక్షా 80వేలకు పైగా పోస్టులు భర్తీచేసి చరిత్ర సృష్టించారని ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులలో అధిక శాతం ఆయన హయాంలో ఉద్యోగాలు పొందిన వారేనని వివరించారు.

మట్టి వినాయక ప్రతిమనే పూజించండి : ఎస్పీ

చిత్తూరు అర్బన్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక ప్రతిమనే పూజించాలని ప్రజలను ఎస్పీ మణికంఠ కోరారు. జిల్లా ప్రజలకు, పోలీసు కుటుంబాలకు వినాయక చవితి శుభాకాంక్షలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

గంబూసియా చేపలతో కీటకజనిత వ్యాధులకు చెక్



గంగినేని చెరువులో గంబూసియా చేప పిల్లలను వదులుతున్న అధికారులు

చిత్తూరు అర్బన్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): కీటకజనిత వ్యాధులకు గంబూసియా చేపలతో చెక్ పెట్టవచ్చని అధికారులు తెలిపారు.చిత్తూరులోని గంగినేని చెరువులో డీఎంహెచ్‌వో సుధారాణి, కమిషనర్ నరసింహప్రసాద్, జిల్లా మలేరియా నివారణాధికారి వేణుగోపాల్, ఎంహెచ్‌వో లోకేష్‌లు గంబూసియా చేప పిల్లలను మంగళవారం వదిలారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఈ చేపలు నీటిలోని దోమల లార్వాలను తిని జీవిస్తాయన్నారు. దీనివల్ల దోమల వ్యాప్తి తగ్గి.. వ్యాధులూ తగ్గుతాయని చెప్పారు. కట్టమంచి చెరువు, బండపల్లె, దుర్గానగర్ తదితర చెరువుల్లో సుమారు లక్ష గంబూసియా చేపపిల్లలను వదిలినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా నాగరాజు



నాగరాజు - శివారెడ్డి

చిత్తూరు రూరల్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా జిల్లా కార్యదర్శిగా ఉన్న నాగరాజును, జిల్లా సహాయ కార్యదర్శిగా శివారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు పార్టీ నాయకత్వం మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొంది. జిల్లా సమగ్ర అభివృద్ధికి పోరాడతామని ఎన్నికైన వారు తెలిపారు. ఈ అవకాశాన్ని కల్పించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. వీరిని పలువురు అభినందించారు.

బైక్‌నుంచి పడ్డ కార్మికురాలి మృతి



శశి (ఫైల్ ఫొటో)

విజయపురం, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): బైక్ నుంచి పడ్డ ఓ భవన నిర్మాణ కార్మికురాలు మృతి చెందారు. విజయపురం మండలంలోని కళియబాకం మిట్టకండ్రిగకు చెందిన శశి (40) భవన నిర్మాణ కార్మికురాలిగా పనిచేస్తున్నారు. మంగళవారం పని కోసం పన్నూరు సబ్‌స్టేషన్‌కు వెళుతూ.. మార్గమధ్యంలో లిఫ్ట్ అడిగి ఓ బైక్ ఎక్కింది. కళియంబాకం సమీపంలో చిత్తూరు - తచ్చూరు హైవే స్పీడ్ బ్రేకర్ వద్దకొచ్చేసరికి ఆమె అదుపుతప్పి బైక్ నుంచి కిందపడింది. తీవ్రగాయాలవడంతో నగరి ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో తిరుపతికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహేష్‌బాబు తెలిపారు.

యువతి అదృశ్యంపై కేసు నమోదు



రాధిక

బంగారుపాళ్యం, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): ఓ యువతి అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ప్రసాద్ మంగళవారం తెలిపారు. తవణంపల్లె మండలం దిగువమోదలపల్లెకి చెందిన వెంకటేశ్వర్లు, సుజాతల కుమార్తె రాధిక (19) తన అవ్వగారి ఊరైన బంగారుపాళ్యం మండలం తంబుగానిపల్లెకి సోమవారం వచ్చింది. తర్వాత ఇంటి వద్ద కనబడకపోవడంతో వారి తల్లిదండ్రులు చుట్టుపక్కల వెతికారు. ఆచూకీ లభించకపోవడంతో మంగళవారం యువతి తల్లి ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ఎస్ఎస్ ఏపీసీగా వెంకటరమణ కొనసాగింపు

చిత్తూరు సెంట్రల్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): జిల్లా సమగ్ర శిక్షలో అడిషనల్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ (ఎస్ఎస్ ఏపీసీ)గా వెంకటరమణ కొనసాగనున్నారు. మాతృశాఖైన కో-ఆపరేటివ్‌లో అసిస్టెంట్ రిజిస్ట్రార్ నుంచి డివిజనల్ లెవల్ కో-ఆపరేటివ్ అధికారిగా పదోన్నతి పొందిన విషయం తెలిసిందే. ఎస్ఎస్ ఏపీసీగా రిలీవ్ కావడంతోపాటు మాతృశాఖలో డీఎల్‌సీవోగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం మర్యాద పూర్వకంగా కలెక్టర్ సుమిత్ కుమార్‌ను కలిశారు. రెగ్యులర్ పోస్టుతోపాటు ఎస్ఎస్ ఏపీసీగా ఎఫ్ఏసీ కింద అదనపు బాధ్యతలు అప్పగిస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

సహకార శాఖలో బదిలీలు

చిత్తూరు కలెక్టరేట్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): ఎట్టకేలకు సహకార శాఖలో బదిలీలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఎస్ఎస్‌లో పనిచేస్తున్న వెంకటరమణ.. అసిస్టెంట్ రిజిస్ట్రార్ నుంచి డిప్యూటీ రిజిస్ట్రార్‌గా పదోన్నతి పొంది చిత్తూరు సహకార డివిజనల్ అధికారిగా నియమితులయ్యారు. తిరుపతిలో సీనియర్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న జయలక్ష్మి.. అసిస్టెంట్ రిజిస్ట్రార్‌గా పదోన్నతి పొంది చిత్తూరు డీఎల్‌సీవో కార్యాలయానికి వచ్చారు. ఇప్పటి వరకు డీసీసీబీ ఓఎస్డీగా ఉన్న నారాయణమ్మను జిల్లా సహకార అకౌంట్స్ ఆఫీసర్‌గా బదిలీ చేశారు. ఇక్కడ పనిచేస్తున్న బ్రహ్మానందరెడ్డి.. తిరుపతి బదిలీ అయ్యారు.

11 బార్లకు 8 దరఖాస్తులు

చిత్తూరు సిటీ, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): బార్ లైసెన్స్‌ల దరఖాస్తు గడువు ఈనెల 29వ తేదీవరకు పొడిగిస్తున్నట్లు ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 18వ తేదీన జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేయనున్న 11 బార్లకు దరఖాస్తులు ఆహ్వానించింది. మంగళవారం సాయంత్రం ఐదు గంటలవరకు దరఖాస్తుల స్వీకరణకు గడువు విధించింది. ఇప్పటి వరకు 11 బార్లకు కేవలం ఎనిమిది దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. రాష్ట్ర వ్యాప్తంగా బార్ల ఏర్పాటుకు మద్యం వ్యాపారులు ఆసక్తి చూపకపోవడంతో ప్రభుత్వం ఆశించిన మేరకు దరఖాస్తులు రాలేదు. ఈ క్రమంలో ఈనెల 29వ తేదీ సాయంత్రం ఆరు గంటలవరకు దరఖాస్తుల స్వీకరణకు గడువు పొడిగించింది. 30వ తేదీ ఉదయం ఎనిమిది గంటలకు కలెక్టరేట్‌లోని డీఆర్‌డీఏ మీటింగ్ హాల్‌లో లాటరీ ద్వారా బార్ల కేటాయింపు ఉంటుంది.





జనంతో కిక్కిరిసిన చర్చివీధి - 75 దొడ్డిపల్లెలో 40 అడుగుల గణపతి విగ్రహం



పూజా సామగ్రి కొనుగోలు చేస్తున్న జనం

చిత్తూరులో 'చవితి' సందడి



డీఐ రోడ్డులో శివశక్తి వినాయక ఉత్సవ మండపం వద్ద విద్యుద్దీపాలంకరణ

చిత్తూరు కల్చరల్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): చిత్తూరు నగరంలో మంగళవారం వినాయక చవితి సందడి నెలకొంది. చర్చివీధితోపాటు ప్రధాన ప్రాంతాలన్నీ వినాయక ప్రతిమలు, పూజా సామగ్రి కొనుగోళ్లకు వచ్చిన జనంతో కిక్కిరిశాయి. పలు ప్రాంతాల్లో దాతలు, ప్రజా ప్రతినిధులు.. మట్టి వినాయక ప్రతిమలను జనానికి వితరణ చేశారు.



మట్టి వినాయక ప్రతిమలను కొనుగోలు చేస్తున్న మహిళలు

కాణిపాక బ్రహ్మోత్సవాలపై డ్రోన్ల పర్యవేక్షణ

నేడు అంతరాలయ దర్శనం రద్దు - సమీక్షా సమావేశంలో కలెక్టర్

ఐరాల(కాణిపాకం), ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకంలో నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలపై 24గంటలూ డ్రోన్ కెమెరాల పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశించారు.కాణిపాక ఆలయ సమావేశ మందిరంలో ఎస్పీ మణికంఠ, ఈవో పెంచల కిషోర్ తదితరులతో మంగళవారం సమీక్షా సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ వేలసంఖ్యలో భక్తులు ఆలయానికి విచ్చేసున్నందున అంతరాలయ దర్శనాన్ని రద్దు చేస్తున్నట్లు తెలిపారు.ఆలయ పరిసరాల్లో ఎక్కడా అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక డీఎస్పీ, పోలీసు సిబ్బంది, హోంగార్డులను నియమించినట్లు తెలిపారు. ఆలయ ప్రాంగణం, సుపథ మండపం, పుష్కరిణి,పార్కింగ్,బస్టాండ్,కల్యాణ కట్ట వద్ద పటిష్టమైన భద్రతను కల్పిస్తున్నట్లు తెలిపారు.ఆలయ ఆధ్వర్యంలో సీసీ టీవీల ద్వారా నిరంతరం భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తామన్నారు. హెల్ప్ డెస్కు ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ రూం ద్వారా పర్యవేక్షిస్తుంటారన్నారు. చిత్తూరు ఆర్డీవో ఆధ్వర్యంలో ప్రోటోకాల్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఆర్టీసీ సహకారంతో అదనపు బస్సులను తిరుపతి,చిత్తూరు నుంచి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వేల సంఖ్యలో భక్తులు విచ్చేయనున్నందున 21 రోజుల పాటు కాణిపాకంలో ఎక్కడ కానీ పారిశుధ్యం లోపించకుండా చూడాలన్నారు. అక్కడక్కడ మొబైల్ మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని సూచించారు. నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలో తెప్పోత్సవానికి ఏర్పాట్లు చేపట్టాలన్నారు. చవితి రోజైన బుధవారం స్వామివారికి దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు సమర్పిస్తున్నందున జాగ్రత్తగా ప్రోటోకాల్ పాటించాలన్నారు.అసిస్టెంట్ కలెక్టర్ నరేంద్ర పాడల్, ఆర్డీవో శ్రీనివాసులు, ఏఈవోలు రవీంద్రబాబు, ఎస్పీ కృష్ణారెడ్డి, ధనపాల్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీ ప్రకారం మెగా డీఎస్సీ నిర్వహణ

● టీడీపీ నాయకులు



మీడియాతో మాట్లాడుతున్న టీడీపీ నేతలు

చిత్తూరు సిటీ, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం మెగా డీఎస్సీని సమర్థవంతంగా నిర్వహించారని టీడీపీ నాయకులు తెలిపారు. మంగళవారం స్థానిక లక్ష్మీనగర్ కాలనీలో చిత్తూరు ఎమ్మెల్యే జగన్మోహన్, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీ మోహన్, జిల్లా పార్టీ కార్యాలయంలో చిత్తూరు పార్లమెంటు అధ్యక్షుడు సీఆర్ రాజన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు తదితరులు వేర్వేరుగా విలేకరుల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. యువతకు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం పారదర్శకంగా మెగా డీఎస్సీ నిర్వహించిందన్నారు. మెగా డీఎస్సీ ఆపడానికి మాజీ సీఎం జగన్.. 24 కేసులు పెట్టించారని విమర్శించారు. అవన్నీ తట్టుకుని డీఎస్సీ నిర్వహించిన ఘనత విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌కు దక్కిందన్నారు. సీఎం చంద్రబాబు 14 ఏళ్ల పాలనతో 13 డీఎస్సీలు నిర్వహించి 1,80,208 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశారని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం.. గురువులను మద్యం దుకాణాల ముందు కాపలాదారులుగా ఉంచి మానసిక క్షోభకు గురి చేసిందని మండిపడ్డారు. విపక్ష పార్టీగా వైసీపీ ఉండటం రాష్ట్ర ప్రజల దురదృష్టమన్నారు.నేతలు కోదండయాదవ్, మోహన్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

రేపటినుంచి డీఎస్సీ అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన

చిత్తూరులో రెండు కేంద్రాల ఏర్పాటు: డీఈవో వరలక్ష్మి



చిత్తూరు సెంట్రల్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): మెగా డీఎస్సీ-2025 అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన గురువారం ఉదయం తొమ్మిది గంటల నుంచి ప్రారంభం కానుందని డీఈవో వరలక్ష్మి తెలిపారు. పరిశీలన కోసం చిత్తూరులో రెండు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. తన చాంబర్‌లో మంగళవారం మీడియాకు మరిన్ని వివరాలు తెలియజేశారు. ఆమె మాటల్లోనే.. ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రాతిపదికన 1478 టీచర్ పోస్టులు భర్తీ చేయనున్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే రాష్ట్ర విద్యాశాఖ మెరిట్ జాబితా విడుదల చేసింది. అభ్యర్థుల లాగిన్‌కు ధ్రువీకరణ పత్రాల పరిశీలన వివరాలను పంపింది. తిరుపతి రోడ్డులోని ముత్తిరేవుల సమీపంలోని శ్రీవెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల (ఎస్వీ సెట్), మురకంబట్టులోని అపోలో విశ్వవిద్యాలయాన్ని ధ్రువీకరణ పత్రాల పరిశీలన కేంద్రాలుగా ఎంపిక చేశాం. పరిశీలనకు జిల్లా విద్యాశాఖ, రెవెన్యూ డీటీ, మండల ఇన్ఫర్మేషన్ సిస్టమ్, ఇతర లైనింగ్ శాఖల సంయుక్తంగా 110 మందితో 30 బృందాలు ఏర్పాటయ్యాయి. అపోలోలో 15, ఎస్వీసెట్‌లో 15 బృందాలు ఉంటాయి. పర్యవేక్షణకు పది బృందాలు నియమించాం. అభ్యర్థులు వెబ్ సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న వెరిఫికేషన్ కాల్ లెటర్‌తోపాటు ఇప్పటికే డీఎస్సీ సైట్‌లో అప్‌లోడ్ చేసిన ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాల, ఐదు పాస్‌పోర్టుసైజ్ ఫొటోలతో పరిశీలనకు హాజరు కావాలి. ధ్రువీకరణ పత్రాల మూడు సెట్ల జెరాక్స్ కాపీలను ఒక ఫోల్డర్‌లో భద్రపరచి, హాల్ టికెట్ నెంబరు, పేరు రాసి సమర్పించాలి. ఫిజికల్ హ్యాండీ క్యాప్డ్ కేటగిరీ అభ్యర్థులకు రాష్ట్ర ప్రభుత్వం సిఫార్సు చేసిన రాష్ట్రంలోని ఆయా లైనింగ్ హాస్పిటల్‌లో పరీక్షలు చేయించేందుకు తగిన ఏర్పాట్లు చేశాం. ఎవరైనా అభ్యర్థులు నకిలీ/తప్పుడు ధ్రువపత్రాలు సమర్పించారని తేలితే, క్రిమినల్ చర్యలు తీసుకోనున్నాం.. అని డీఈవో హెచ్చరించారు.

మినీ లారీని ఢీకొన్న కారు

ఒకరి దుర్మరణం, ఎనిమిది మందికి గాయాలు



మృతి చెందిన వినోద్‌కుమార్ - నుజ్జయిన కారులోనే ఇరుక్కుపోయిన వినోద్‌కుమార్

బంగారుపాళ్యం, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): మినీ లారీని కారు ఢీకొన్న ప్రమాదంలో ఒకరు దుర్మరణం చెందారు. ఎనిమిది మందికి గాయాలయ్యాయి. సీఐ శ్రీనివాసులు తెలిపిన వివరాల మేరకు.. వేలూరుకు చెందిన సుల్తాన్ బాషా, షాహీన్, బషీరాబీ, నస్రీన్ పర్వీన్, నజీరా, రాకీ, అఫ్రోజ్, కారు డ్రైవర్ బాలమురళీకృష్ణ, ఫొటోగ్రాఫర్ వినోద్ కుమార్ (45)లు బెంగళూరులో జరిగిన వివాహానికి వెళ్లారు. తిరిగి కారులో బయల్దేరారు. చెన్నై - బెంగళూరు జాతీయ రహదారిలో బంగారుపాళ్యం మండలం మొగిలి ఘాట్‌లోని దొరచెరువు వద్దకొచ్చేసరికి మంగళవారం వేకువజామున ముందు వెళుతున్న మినీ లారీని వీరి కారు వెనుకనుంచి వేగంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో వినోద్ కుమార్ కారులోనే ఇరుక్కుపోయి తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. మిగిలిన ఎనిమిది మంది స్వల్ప గాయాలతో బయపడ్డారు. క్షతగాత్రులను పలమనేరు ప్రభుత్వ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. మెరుగైన వైద్య నిమిత్తం వేలూరు సీఎంసీకి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

మంగళపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలకు అరుదైన గౌరవం



ఎమ్మెల్యే మురళీమోహన్ నుంచి ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న హెచ్ఎం రాజ్యలక్ష్మి తదితరులు

బంగారుపాళ్యం, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): మంగళ విద్యావాణి మాసపత్రికను నడుపుతున్న మంగళపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలకు యూఎస్ వరల్డ్ బుక్ రికార్డులో చోటు దక్కింది. దీనికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాన్ని చిత్తూరులో మంగళవారం పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ ద్వారా హెచ్ఎం రాజ్యలక్ష్మి, పూర్వ హెచ్ఎం లలిత, ఏపీ మ్యాథ్స్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అరుణశివప్రసాద్ అందుకున్నారు. ఉపాధ్యాయులు పిళ్లారప్ప, భారతి, రవీంద్రారెడ్డి, రమాదేవి, అమర్‌నాథ్‌రెడ్డి, టీచర్లు సుధాకర్, విజయ్, హరీష్, జేవీవీ జిల్లా ఉపాధ్యక్షురాలు జయంతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ రికార్డు రావడంపై వెనుక ఉపాధ్యాయుల బృందం శ్రమ ఎంతో ఉందని ప్రశంసించారు. టీడీపీ మండల అధ్యక్షుడు ఎస్పీ ధరణీప్రసాద్ మాట్లాడుతూ.. తాజా మాసపత్రికకు అయ్యే ఖర్చును తాను భరిస్తానని తెలిపారు.

మట్టి రవాణాపై హంగామా

● స్పందించిన ఎమ్మెల్యే, తహసీల్దార్

శ్రీరంగరాజపురం, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): శ్రీరంగరాజపురం మండలంలోని 52.కనికాపురం సమీపంలోని కమ్మరాయలగుట్టలో మట్టి తరలిస్తున్నారనే సమాచారంతో మంగళవారం వీఆర్వో భరణి అక్కడికి వెళ్లి టిప్పర్లను నిలిపేశారు. అనుమతి పత్రాలను చూపించాలని అడిగారు. మైనింగ్ అధికారుల నుంచి అనుమతి ఉందని అక్కడి వర్కర్లు వీఆర్వోకు బదులిచ్చారు.అనుమతి పత్రాలు చూపించాక పనులు చేసుకోమని అక్కడి యంత్రాలను నిలిపేశారు.ఈ విషయంగా తహసీల్దార్ లోకనాథపిళ్లైను వివరణ కోరగా.. 'చిత్తూరు- తచ్చూరు హైవే నిర్మాణానికి 1.50 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి అవసరమని గతంలో మైనింగ్ అధికారులు దరఖాస్తు చేసుకున్నారు. 30 వేల క్యూబిక్ మీటర్లకు అనుమతిస్తూ ఎన్‌వోసీని మైనింగ్ అధికారులకు ఇచ్చాం. కమ్మరాయలగుట్టలో మట్టి తరలిస్తున్నవారు మైనింగ్ అధికారుల నుంచి అనుమతి తీసుకున్నారా.. లేదా.. అనే విషయం తెలియాల్సి ఉంది. అనుమతి తీసుకుని ఉంటే మట్టి తరలించుకోవచ్చు. లేదంటే చర్యలు తీసుకుంటాం.'అన్నారు. ఇదిలా ఉండగా, కమ్మరాయలగుట్టలో అక్రమంగా మట్టి తరలిస్తున్నారని సోషల్ మీడియాలో ప్రచారం జరగడంతో ఎమ్మెల్యే థామస్ స్పందించారు.మంగళవారం వాయిస్ రికార్డింగ్‌ను విడుదల చేశారు. 'చిత్తూరు- తచ్చూరు హైవే కోసం ఆ మట్టిని వాడుకుంటున్నారు. అక్రమంగా తమిళనాడుకు తరలిస్తున్నారని తప్పుడు ప్రచారం చేయొద్దు' అని కోరారు.

గోసంరక్షణ ట్రస్టుకు రూ.3 లక్షల వితరణ



దాతలకు రసీదు అందజేస్తున్న వాసు

ఐరాల(కాణిపాకం), ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): కాణిపాక వరసిద్ధుడి ఆలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గోసంరక్షణ ట్రస్టుకు కైకలూరుకు చెందిన మాధవి కుటుంబ సభ్యులు మంగళవారం రూ.3,00,000, బెంగళూరు చెందిన బాబు రూ.1,00,116 విరాళంగా అందించారు. దాతలను సూపరింటెండెంట్ వాసు ఆలయ మర్యాదలతో ఆహ్వానించి స్వామి దర్శన ఏర్పాట్లు చేశారు. ఆలయ ఇన్‌స్పెక్టర్ బాలాజీరాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణంలో 'విజిలెన్స్' తనిఖీలు



తవణంపల్లెలోని ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న సీఐ చంద్రశేఖర్ తదితరులు

తవణంపల్లె, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): తవణంపల్లెలోని ఎరువుల దుకాణాన్ని విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. యూరియా తీసుకున్న రైతులకు ఫోన్ చేసి నిర్ధారించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏవో ప్రవీణ్, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ రాక

తిరుపతి(కలెక్టరేట్), ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): మహారాష్ట్ర గవర్నర్, ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ బుధవారం రానున్నారు. ఉదయం 10.30గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుని రోడ్డు మార్గాన బయలుదేరి 11.30గంటలకు తిరుచానూరులోని పద్మావతి అమ్మవారిని దర్శించుకోనున్నారు. 12.15గంటలకు తిరుమల పద్మావతి అతిథిగృహానికి చేరుకుని శ్రీవారిని దర్శించుకోనున్నారు రాత్రి అక్కడ బస చేసి గురువారం ఉదయం 11.10గంటలకు రేణిగుంట విమాశ్రయం చేరుకుని ముంబయి వెళ్లనున్నారు.

ఏపీఆర్‌సెట్ కన్వీనర్‌గా సురేంద్రబాబు



తిరుపతి, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): ఏపీఆర్‌సెట్ కన్వీనర్‌గా ఎస్వీయూ లైబ్రరీ సైన్స్ ప్రొఫెసర్ కొంగర సురేంద్రబాబు నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ నియామక ఉత్తర్వులు వెలువరించారు. సురేంద్రబాబును ఎస్వీయూ వీసీ ప్రొఫెసర్ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడులు అభినందించారు. సురేంద్రబాబు ప్రస్తుతం ఎస్వీయూ సెంట్రల్ లైబ్రరీ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. బెస్ట్ లైబ్రేరియన్ అవార్డును పొందారు. పరీక్షల విభాగం డీన్‌గానూ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆయన పర్యవేక్షణలో 22 పీహెచ్‌డీ, 7 ఎంఫిల్ డిగ్రీలు పూర్తయ్యాయి. 38 పరిశోధనా వ్యాసాలు, 2 పుస్తకాలు రూపొందించారు.

విద్యుత్ షాక్‌తో చిన్నారికి అస్వస్థత

చౌడేపల్లె, ఆగస్టు26(ఆంధ్రజ్యోతి): విద్యుత్ షాక్‌తో ఓ చిన్నారి అస్వస్థతకు గురైంది. ఈ సంఘటన చౌడేపల్లె మండలంలో మంగళ వారం జరిగింది. కుటుంబసభ్యుల కథనం మేరకు.. మండలంలోని కాటిపేరి పంచాయతీ గిరిజాపురంలో వినాయక చవితి పండుగకు చిన్నారి నవ్య(10) అమ్మమ్మ ఇంటికి వచ్చింది. సాయంత్రం మిద్దెపై ఆడుకుంటూ ఉండగా మిద్దెపై ఉన్న కరంటు తీగలు పాపకు తగలడంతో షాక్‌కు గురైంది. వెంటనే కుటుంబసభ్యులు పుంగనూరు ఏరియా ఆస్పత్రికి తరలించారు.

'లక్ష'ణంగా స్త్రీశక్తి వినియోగం

తిరుపతి(ఆర్టీసీ), ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): స్త్రీశక్తి పథకం ప్రవేశపెట్టిన పదో రోజున తిరుపతి జిల్లా వ్యాప్తంగా లక్ష మందికిపైగా ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించారు. ప్రయాణికుల్లో 1,04,810 మంది మహిళలు, 1,101మంది బాలికలు ఉన్నారు. డిపోల వారీగా... 14,399 (గూడూరు), 8,197 (మంగళం), 12,882 (పుత్తూరు), 12,898 (సత్యవేడు), 11,721 (శ్రీకాళహస్తి), 8,201 (సూళ్లూరుపేట), 10,652 (తిరుపతి), 14,107 (వెంకటగిరి), 12854 (వాకాడు) మంది ఒక్కరోజే స్త్రీశక్తి పథకాన్ని వినియోగించుకున్నారు. కాగా జిల్లా వ్యాప్తంగా టిక్కెట్ తీసుకుని 1,16,010 మంది బస్సులెక్కరు. వీరి ద్వారా రూ. 1.3కోట్లు రాబడి లభించింది.

పత్రపల్లె చెరువుకు హంద్రీ-నీవా నీళ్లు



పత్రపల్లె చెరువుకు చేరుతున్న కృష్ణాజలాలు

వి.కోట, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): వి.కోట మండలం పత్రపల్లె చెరువుకు హంద్రీ -నీవా కాల్వ నుంచి నీరు ప్రవహిస్తోంది. వారం రోజులుగా కుప్పం బ్రాంచ్ కెనాల్ ద్వారా నీరు కుప్పం వైపు పరుగులు తీస్తున్న విషయం విదితమే. ఇప్పటికే ముదిమడుగు, దాపార్లపల్లె చెరువులకు ఉన్న తూముల నుంచి నీరు లీకై చెరువుల బాటపట్టింది. తాజాగా పత్రపల్లె చెరువుకు ఉన్న తూము వద్ద నుంచి నీరు మంగళవారం ఉదయం నుంచి విడుదల చేశారు. హంద్రా -నీవా కాల్వలో ప్రవాహం పెరగడంతో చిన్నపాటి చెరువులకు నీటిని విడుదల చేసినట్లు తెలుస్తోంది.

చౌకదుకాణాల్లో ఆకస్మిక తనిఖీలుంటాయి



మాట్లాడుతున్న తహసీల్దార్ ఇన్బనాథన్

పలమనేరు, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): పలమనేరు మండలం లో సెప్టెంబరు 1నుంచి నిత్యావసర సరుకులు తీసుకొనే లబ్ధిదారు లందరికీ స్మార్టుకార్డులు పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ ఇన్బనాథన్ తెలిపారు. మంగళవారం పలమనేరులో చౌకదుకాణ డీలర్లతో సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సెప్టెంబరు 1నుంచి స్మార్టుకార్డుల పంపిణీ చేపడుతున్నామని చెప్పారు. అంతేగాక చౌక దుకాణాలలో ఇకపై ఆకస్మిక తనిఖీలు చేస్తామని, ఎక్కడైనా పొరబాట్లు జరిగితే ఉపేక్షించేదిలేదని పేర్కొన్నారు. డీలర్లు సమయపాలన పాటిం చాలని, సకాలంలో సరుకులు పంపిణీ చేయాలనిన సూచించారు.



ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
తిరుపతి - 9703618708, 9030367786, 9703618705, 9703618710, 9985411629, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లి - 9985417476, 9848161191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596

CHANGE OF NAME

I GHANI SHOUKAT (Old Name) S/o, MOHAMMAD GANI, D.No 27-823,Telephone Colony, CHITTOOR, Chittoor Dist., A.P.,517002, I Changed my name to GHANI SHOUKATH. Hence forth i will be known as GHANI SHOUKATH.
AJT-632

WANTED

తిరుపతిలో ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీ నందు పనిచేయుటకు Junior Accountant, సెక్యూరిటీ గార్డ్స్, డ్రైవర్స్ కావలెను. సంప్ర: 97411 63131, 96763 29827.
AJT-1563

CHANGE OF NAME

I, M.GURUDEVA NAIDU S/o. M.CHINNAMMA NAIDU 19-3-1/201, SLV Residency,Postal Colony,Renigunta Road, Tirupati Town &Dt., AP- 517501, I have changed my name to MALLIDI GURUDEVA NAIDU S/o M. CHINNAMA NAIDU (New Name). Henceforth i will be known as MALLIDI GURUDEVA NAIDU S/o M.CHINNAMA NAIDU (New Name)
AJT-1568

బంగారం కొనబడును

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టు మెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర:7382114647.
AJA- 246568

CHANGE OF NAME

I,VAKKAKULA MUNASWAMY (Old Name) S/o late VAKKAKULA MUNASWAMY REDDY R/O Door No:13-3-344/13A, Jabbar layout, Tirupati -517501, Andhra Pradesh. I changed my name to VAKKAKULA MUNASWAMY REDDY. Henceforth I will be known as VAKKAKULA MUNASWAMY REDDY.
AJT-1564

CHANGE OF NAME

I, T. RUTH KUMARI W/o. TURUMARLA SIMON AMRUTH KUMAR R/o.6-1-8A,Old Maternity Hospital Road, Opp Rajanna Park, East Mission Compound, TIRUPATI URBAN, TIRUPATI Dist-517501, AP. I Have changed my name to P.KUMARI RUTHA W/o T.S.AMRUTH KUMAR (New Name). Henceforth i will be known as P.KUMARI RUTHA W/o T.S.AMRUTH KUMAR (New Name)
AJT-1565

WANTED

తిరుపతి గాంధీరోడ్డులోని పారగాన్ షూ మార్ట్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన సేల్స్‌మెన్స్ కావలెను. సంప్రదిం చండి: 83413 20235.
AJT-633

WANTED

Wanted Teachers for Physics, Hindi Subjects and Hostel Wardens, Computer Operators for a Reputed School in S.N Puram,Tirupati. Attractive Salary. Cont: 92908 98331, 70138 81383.
AJT -1553

పాఠకులకు ముఖ్యగమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నష్టపోయినా /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

కులధ్రువీకరణ పత్రాల పరిశీలన

సోమల, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): సోమల మండలంలో 6916 కులధ్రువీకరణ పత్రాల వెరిఫికేషన్ లిస్ట్ వచ్చినట్లు తహసీల్దార్ మధుసూదన్ తెలిపారు. మంగళవారం సోమల, నెల్లిమందలో జరుగుతున్న కులధ్రువీకరణ పత్రాల తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వీఆర్వోలు తమ పరిధిలోని గ్రామాల్లో కులధ్రువీకరణ పత్రాల పరిశీలన సమయంలో అందుకు సంబంధించిన టీసీ, ధ్రువీకరణ పత్రాలు అందజేయాలని వెరిఫికేషన్‌కు సహకరించాలన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం మండలంలో 704 మంది రైతులకు పెండింగ్‌లో ఉందని, తల్లిదండ్రులు మృతి చెంది ఆస్తి వారి పేరుపై ఉన్నవారు అన్నదమ్ములు భాగ పరిష్కారం చేసుకోకపోవడం వంటి పలు సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు.

రేపు పలమనేరు మున్సిపల్ సమావేశం

పలమనేరు, ఆగస్టు26(ఆంధ్రజ్యోతి): పలమనేరు మున్సిపల్ సాధారణ సమావేశం ఈనెల 28 వతేదీ ఉదయం 11 గంటలకు మున్సిపల్ మీటింగ్ హాలులో జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ ఎన్.వి.రమణారెడ్డి తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ చాముండేశ్వరి అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి మున్సిపల్ కౌన్సిలర్లు, కో-ఆప్షన్‌సభ్యులు తప్పక హాజరు కావాలని కోరారు.

హిందూ ముస్లింలు సోదర భావంతో మెలగాలి



మాట్లాడుతున్న ఎస్‌ఐ శివవంకర

సోమల, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 27న వినాయక చవితి పర్వదినం సందర్భంగా ఎలాంటి సంఘటనలు జరగకుండా హిందూ ముస్లింలు సోదరభావంతో ఉండాలని సోమల ఎస్‌ఐ శివశంకర సూచించారు. మంగళవారం స్థానిక పోలీసు స్టేషన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పండుగ సమయంలో ఘర్షణలకు పాల్పడరాదని పోలీసు నిఘా ఉంటుందని అల్లరి చేష్టలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. సింగిల్ విండో అధ్యక్షుడు శివశంకర, మహేంద్రబాబు, పాల శ్రీనివాసులు, అభిషేక్, నవీన్ రాయల్, మునాఫ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పెద్దిరెడ్డి పెదనాన్న కుమారుడి మృతి



సదుం, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పెదనాన్న కుమారుడు వెంకటరమణారెడ్డి(75) మంగళవారం మృతిచెందాడు. మృతుని కుటుంబాన్ని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పరామర్శించారు.

ఎరువుల దుకాణంలో తనిఖీలు



తనిఖీ చేస్తున్న జిల్లా వ్యవసాయశాఖ అధికారి మురళీకృష్ణ

పలమనేరు, ఆగస్టు26(ఆంధ్రజ్యోతి): పలమనేరులోని గ్రోమోర్ సెంటర్‌లోని ఎరువులను, స్టాకు నిల్వలను మంగళవారం జిల్లా వ్యవ సాయశాఖ అధికారి మురళీకృష్ణ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణంలోని రిజిస్టర్లను సైతం తనిఖీ చేశారు. ఎరువులను ఎంఆర్‌పీ ధరలకే విక్రయించాలని దుకాణదారుడిని ఆదేశించారు. పుంగనూరు ఏడీఏ శివకుమార్, పలమనేరు ఏవో సంధ్య, ఏఈఓ కుమారనాయుడు పాల్గొన్నారు.

ప్రైవేటు పాఠశాలలో చోరీ

రామకుప్పం, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): రామకుప్పం మండలం రాజుపేట హంద్రీ-నీవా కాలువ సమీపంలోని గ్రీన్‌వ్యాలీ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో సోమవారం రాత్రి చోరీ జరిగింది. స్కూల్ ఇన్‌చార్జీ కరస్పాండెంట్ శ్రీనివాసులురెడ్డి పోలీసులకిచ్చిన ఫిర్యాదు మేరకు.. మంగళవారం ఉదయం ఉపాధ్యాయురాలు ఉమ పాఠశాల తలుపు తీశారు. లోపలికి వెళ్లగా పాఠశాల వెనుక గోడకు ఉన్న ఇనుప కమ్మీలు కోసి ఉండటాన్ని గమనించారు. ప్రిన్సిపాల్ జ్యోతీశ్వరన్‌కు ఫోన్ చేసి ఈ విషయాన్ని తెలిపారు. దుండగులు కిటికీ కమ్మీలు కోసి లోపలకు ప్రవేశించి సీసీ కెమెరా డీవీఆర్, వైఫై రూటర్, హార్డ్‌డిస్క్, ల్యాప్‌ట్యాప్, 12జతల షూలు, వేంకటేశ్వరస్వామి పంచలోహ విగ్రహం, ఇత్తడి కామాక్షి దీపం, హోమ్‌థియేటర్‌ను ఎత్తికెళ్లారు. మొత్తం రూ.84,350 విలువైన వస్తువులు చోరీకి గురయ్యాయి. పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

ఊరికి పచ్చని తోరణం

- వినాయక చవితికి మండపాల ముస్తాబు
- రూ.100 నుంచి విగ్రహాల అమ్మకాలు
- కొనుగోలుదారులతో కిక్కిరిసిన పుంగనూరు



అరటి పిలకలు కొనుగోలు చేస్తున్న జనం

పుంగనూరు, ఆగస్టు26(ఆంధ్రజ్యోతి): వినాయక సంబరాలకు ఊళ్లు సిద్ధమయ్యాయి. ఊళ్లన్నీ పచ్చని పందిళ్ల మండపాలతో కళకళలాడుతున్నాయి. వినాయక ప్రతిమలు, పూజా సామగ్రి కొనుగోళ్లతో పుంగనూరు పట్టణం మంగళవారం కిటకిటలాడింది. పూజలకు అవసరమైన వస్తువులు చిన్న ప్రతిమలు, ఆరటి, మామిడి, ఎలక, జామ, దానిమ్మ, జిల్లేడు, బిల్వపత్రి, గరిక తదితర పండ్ల విక్రయాలు భారీగా జరిగాయి. 2 అరటి పిలకలు రూ.50, 2 చెరుకు గడలు రూ.50లు చొప్పున పలికాయి. ఇక వినాయక విగ్రహాల ఏర్పాటుకు పట్టణంతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో మండపాలు సిద్ధం చేశారు. విద్యుత్ దీపాలు, మామిడి తోరణాలు, రంగవల్లులతో ప్రత్యేకంగా అలంకరించారు. నిమజ్జనం నిర్వహించే వరకు వారం నుంచి 10రోజులు గ్రామాల్లో విగ్రహాలకు భక్తిశ్రద్ధలతో పూజలు, చెక్కభజనలు, కోలాటాలు తదితర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటలు జరగకుండా సీఐ సుబ్బరాయుడు, ఎస్‌ఐ వెంకటరమణలు బందోబస్తు ఏర్పాటు చేశారు. గ్రామాలకు పట్టణం నుంచి విస్తృతంగా విగ్రహాలను తరలించారు.

చౌడేపల్లెలో వినాయక సందడి

చౌడేపల్లె, ఆగస్టు26(ఆంధ్రజ్యోతి):వినాయక చవితి పర్వదినం సందర్భంగా మండలంలో సందడి మొదలైంది. మంగళవారం బస్టాండులో మట్టి విగ్రహాల విక్రయాలు, పూలు, పండ్లు, పూజ సామగ్రి కోసం బస్టాండు కిక్కిరిసింది. మట్టి విగ్రహాలు రూ.100 నుంచి రూ.300 పలుకుతున్నాయి. గత ఏడాది కన్నా ఈఏడాది మట్టి వినాయకుల ధరలు అధికంగానే ఉన్నాయి. వినాయక చవితి పర్వదినం కావడంతో పూల ధరలు కూడా ఆకాశాన్ని అంటుతున్నాయి. పండుగ సంత కావడంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కూరగాయలు, పూజ సామగ్రి కోసం అధికసంఖ్యలో తరలి రావడంతో బస్టాండులో వాహనాలతో ట్రాఫిక్ అడుగడుగునా స్తంభించింది. వినాయక ప్రతిమలు, పూజసామగ్రి కొనుగోలుదారులతో సందడిగా మారింది.



బస్టాండులో విక్రయానికి ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలు

సీమ రైతులపై వైసీపీ మొసలి కన్నీరు

మాజీ ఎమ్మెల్సీ గౌనివారిశ్రీనివాసులు

రామకుప్పం/శాంతిపురం, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): వైసీపీ ప్రభుత్వం రాయలసీమ రైతులపట్ల మొసలికన్నీరు కార్చిందే తప్ప రైతులకు చేసిందేమీ లేదని మాజీ ఎమ్మెల్సీ టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి గౌనివారి శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. హంద్రీ-నీవా సుజల స్రవంతి ప్రాజెక్టును పూర్తి చేసిన చంద్రబాబు రాష్ట్ర చరిత్రలో అపరభగరథుడిగా చరిత్రలో నిలిచిపోతారని పేర్కొన్నారు. 2014-2019 మధ్య కాలంలో టీడీపీ ప్రభుత్వం రూ.4,182కోట్ల వ్యయంతో హంద్రీ -నీవా ప్రాజెక్టు 80 శాతం పనులను పూర్తిచేసిందని తెలియజేశారు. 2019 -2025 మధ్య వైసీపీ ప్రభుత్వం మిగిలిన 20శాతం పనులు పూర్తి చేయలేకపోయిందని పేర్కొన్నారు. 2023లో యువగళం పాదయాత్రలో నారా లోకేశ్ ఆ అంశాన్ని ప్రస్తావిస్తూ తమ ప్రభుత్వం రాగానే ఏడాదిలో హంద్రీ-నీవా ప్రాజెక్టును పూర్తి చేసి సీమను సస్యశ్యామలం చేస్తామని ప్రకటించారని గుర్తు చేశారు. ఆయన చెప్పిన విధంగానే కూటమి ప్రభుత్వం 14నెలలోనే 730 కి.మీ హంద్రీ-నీవా ఆధునీకరణ పనులు పూర్తి చేసిందని తెలిపారు. హంద్రీ-నీవా చిట్టచివరి గమ్యస్థానమైన కుప్పానికి హంద్రీ-నీవా జలాలను తీసుకొచ్చిందని పేర్కొన్నారు. తన రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం ఎన్నికలకు మూడు నెలల ముందు కుప్పానికి కృష్ణాజలాలను విడుదల చేస్తున్నానంటూ జగన్ బటన్ నొక్కి అభాసుపాలయ్యారని తెలిపారు. అయినా వైఎస్‌రాజశేఖరరెడ్డి, జగన్‌ల కృషి వల్లే కుప్పానికి కృష్ణా జలాలు వచ్చాయని వైసీపీ నేతలు పేర్కొనడం హాస్యాస్పదమని వివరించారు. రైతుల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తోంది ఎవరో ప్రజలందరికీ తెలుసని పేర్కొన్నారు. అందుకే గత ఎన్నికల్లో వైసీపీని 11స్థానాలకే పరిమితం చేశారని గుర్తుచేశారు.

వినాయక చవితికి ఏర్పాట్లు పూర్తి



పల్లెలకు తరలుతున్న వినాయక ప్రతిమలు

సోమల, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): వినాయక చవితి ఉత్సవాలు వాడవాడల్లో జరుపుకునేందుకు యువత పోటా పోటీగా ఏర్పాట్లు చురుగ్గా చేపట్టారు. ఆధునీకరణగా మండపాల ఏర్పాట్లు, విద్యుత్ దీపాలంక రణలు, ఆర్చిలు ఏర్పాటుకు యువత శ్రమిస్తున్నారు. అలాగే మండలంలో పలు చోట్ల వినాయకస్వామి విగ్రహాలు అమ్మకాలకు శ్రామికులు శ్రమిస్తున్నారు. ఇళ్లలో మట్టి బొమ్మల ఏర్పాటు చేసుకునేందుకు పలురకాల విగ్రహాలను సిద్ధం చేస్తున్నారు. సోమలలో నాలుగు చోట్ల, కందూరులో నాలుగు, పెద్దఉప్పరపల్లెలో ఐదు చోట్ల పల్లె పల్లెలోనూ భారీగా విగ్రహాల ఏర్పాటుకు శ్రీకారం చుడుతున్నారు. అలాగే స్వామివారికి సమర్పించి పూజలకు పలు రకాల పండ్లు, పత్రి కొనుగోళ్లతో దుకాణాలు కిటకిటలాడుతున్నాయి.

రైతుల సంక్షేమానికి ప్రోత్సాహకాలిస్తున్న సీఎం



మాట్లాడుతున్న ఏఎంసీ చైర్మన్ శ్రీనివాసులు నాయుడు

సోమల, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): రైతుల సంక్షేమానికి వ్యవసాయాన్ని ప్రోత్సాహకాలిస్తున్న ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందని సోమల ఏఎంసీ చైర్మన్ శ్రీనివాసులు నాయుడు, సింగిల్ విండో చైర్మన్ శివశంకర పేర్కొన్నారు. మంగళవారం స్థానిక సింగిల్ విండో కార్యాలయంలో వారు మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం కింద తొలి విడతగా రూ. 7వేలు రైతు ఖాతాలకు జమచేశారన్నారు. శాంతి, భద్రతలను అదుపులో పెట్టారని ప్రజలు స్వేచ్ఛగా తమ జీవనం సాగిస్తున్నారని వివరించారు. కాగా వడ్డిపల్లె, ఎర్రనాగులపల్లె, నెలుకూరిపల్లె తదితర గ్రామాల యువతకు ఉచిత విగ్రహాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు శివయ్యానాయుడు, అష్రఫ్ అలీ, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుకు ఇరువైపులా ముళ్లకంపల తొలగింపు



కల్లూరు, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): పులిచెర్ల మండలం 106 రామిరెడ్డిగారిపల్లి పంచాయతీ పరిధిలోని గంగమ్మగుడి ఆలయం మలుపు నుంచి అంజనేయస్వామి ఆలయం వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్ల కంపలను టీడీపీ నాయకుల సహకారంతో ఎక్సకవేటర్‌తో తొలగించినట్లు పంచాయతీ కార్యదర్శి శ్రీబాబు తెలిపారు. రోడ్డుకు ఇరువైపులా ముళ్లకంపలు కమ్ముకోవడంతో పలు ప్రమాదాలు సంభవించాయి. దీనిపై స్పందించిన పంచాయతీ కార్యదర్శి స్థానిక టీడీపీ నాయకులతో చర్చించారు. రోడ్డుకు ఇరువైపులా ముళ్లకంపలు తొలగించాలని నిర్ణయించి మంగళవారం ఎక్సకవేటర్ సహాయంతో ముళ్లకంపలు తొలగించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. టీడీపీ నాయకులు హరి, మనోహర్, ఆనంద్ పాల్గొన్నారు.

సోమల మార్కెట్ యార్డులో రూ. 50 లక్షల అభివృద్ధికి ప్రతిపాదనలు



యార్డును పరిశీలిస్తున్న జేడీ రామాంజనేయులు

సోమల, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): సోమల మార్కెట్ యార్డులో రూ. 50 లక్షలతో వివిధ అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు కడప రీజియన్ మార్కెటింగ్ శాఖ జేడీ రామాంజనేయులు తెలిపారు. మంగళవారం సోమల మార్కెట్ యార్డును ఆయన సందర్శంచారు. నూతనంగా ప్రారంభించిన యార్డులో విద్యుత్ సౌకర్యం, రైతుల విశాంత్రి గదులు, తాగునీటి సౌకర్యం, కార్యాలయ ఫర్నీచర్‌కు ప్రభుత్వ అనుమతి కోసం ప్రతిపాదనలు పంపామన్నారు. ఈకార్యక్రమంలో చెన్నపట్నం చెరువు నీటి సంఘ అధ్యక్షుడు గల్లా బోస్, సింగిల్ విండో అధ్యక్షుడు శివశంకర్, సతీశ్, శివయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఆరుగురు జూదరుల అరెస్టు

సోమల, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): సోమల మండలం కరకమంద సమీపంలోని ఎద్దులకొండ వద్ద ఆరుగురు జూదరులను మంగళవారం అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ శివశంకర తెలిపారు. జూదరుల నుంచి రూ. 12,200 స్వాధీనం చేసుకున్నారు. మరో ఇద్దరు పరారయ్యారని వెల్లడించారు. ఎక్కడైనా ఎవరైనా జూదం ఆడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని కోరారు.

వినాయక విగ్రహాల కొనుగోలుకు రూ.5లక్షల వితరణ

పుంగనూరు రూరల్, ఆగస్టు26(ఆంధ్రజ్యోతి): వినాయక విగ్రహాలను గ్రామాల్లో ఏర్పాటు చేయడానికి జనసేన నాయకుడు వేణుగోపాల్‌రెడ్డి రూ.5లక్షలు ఆర్థిక సహాయం చేశారు. బుధవారం పుంగనూరు, చౌడేపల్లె, సోమల, సదుం, పులిచెర్ల, రొంపిచెర్ల మండలాల్లోని గ్రామాల్లో విగ్రహాల ఏర్పాటుకు రూ. 5లక్షలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు శివకుమార్‌రెడ్డి, విరూపాక్షి, నరేంద్రరెడ్డి, నారాయణరెడ్డి, పాముల హరి, చిన్నా, హరినాయక్, బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు. ● స్థానిక కోనేటి వద్ద వెలసిన కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయ అర్చకులు బాలసుబ్రహ్మణ్యం దీక్షితులు, రాముదీక్షితులు ఆధ్వర్యంలో పార్థివ గణపతులను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు. వారాహీ గ్రూపు సహకారంతో అర్చకులు భక్తులకు ఉచితంగా అందజేశారు.





ఆర్థిక సహాయం చేస్తున్న జనసేన నాయకుడు వేణుగోపాల్‌రెడ్డి-- ఉచితంగా విగ్రహాలను పంపిణీ చేస్తున్న అర్చకులు

4న వాహనాల వేలం

పలమనేరు, ఆగస్టు26(ఆంధ్రజ్యోతి) : పలమనేరులో సెప్టెంబరు4వ తేదీ వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు వేలం పాటలు వేలం పాటల్లో పాల్గొనే వారు ఆధార్‌కార్డు, రూ.5000 ధరావత్తు చెల్లించాలని కోరారు. వేలం పాటల అనంతరం డిపాజిట్ మొత్తం వాపసు చేస్తామని వివరించారు.

రేషన్ గోడౌన్ హమాలీ మృతి

సదుం, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): సదుం సివిల్ సప్లైస్ గోడౌన్‌లో హమాలీగా పనిచేస్తున్న స్థానిక అరవపాళెం నివాసి షేక్ ఇబ్రహీం(57) మంగళవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందాడు. అతనికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సహ హమాలీలు ఇబ్రహీం కుటుంబసభ్యులను పరామర్శించారు.

వినాయక ప్రతిమల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి

రొంపిచెర్ల, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): మండలంలో వినాయకుని ప్రతిమలు ఏర్పాటుకు అనుమతులు తప్పక పాటించాలని ఎస్‌ఐ సుబ్బారెడ్డి అన్నారు. ఆయన మంగళవారం మీడియతో మాట్లాడుతూ నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమన్వయం పాటించాలన్నారు.

మట్టి విగ్రహాలు ఏర్పాటు చేయాలి



మట్టి విగ్రహాలు ఏర్పాటు చేయాలని మానవహారం చేపట్టిన విద్యార్థులు

రొంపిచెర్ల, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్రజలు మట్టి ప్రతిమలు ఏర్పాటుచేసుకొని పర్యావరణానికి సహకరించాలని ఎంఈవో శ్రీనివాసులు, హెచ్‌ఎం ధనలక్ష్మీ అన్నారు. మంగళవారం ఉదయం ఈమేరకు రొంపిచెర్ల పట్టణ వీధులలో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలసి ప్లాస్టిక్ వినాయకులను వాడకండి, మట్టి తోచేసినవి వాడాలని ర్యాలీ నిర్వహించారు. ఉపాధ్యా యులు శ్రీనివాసులు, రఫీ, లీలావతి పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రత అందరి బాధ్యత



చెత్తబుట్టలను పంపిణీ చేస్తున్న సలాం

రామకుప్పం, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో పరిసరాల శుభ్రత ప్రతి ఒక్కరూ బాధ్యతగా గుర్తించాలని టీడీపీ రామకుప్పం మండల నేత సలాం కోరారు. మంగళవారం ఆయన మండల పరిధి గెర్నిపల్లెలో స్వచ్ఛ భారత్- స్వచ్ఛ సంకల్పం కార్యక్రమంలో భాగంగా ప్రజలకు చెత్తబుట్టలను పంపిణీ చేశారు. చెత్తాచెదారాన్ని ఎక్కడపడితే అక్కడ వేయరాదని, ప్రభుత్వం అందించి చెత్త బుట్టల్లో వేసి గ్రామానికి దూరంగా పడవేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. పంచాయతీ కార్యదర్శి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

90 శాతం రాయితీతో యూరియా పంపిణీ



సదుం, ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని కంభంవారిపల్లె పంచాయతీలోని రైతులకు 90 శాతం రాయితీతో యూరియా మంగళవారం పంపిణీ చేశారు. 50 కిలోల బస్తా రూ.270లకు (రూ.1250 ప్రభుత్వ సబ్సిడీతో) పంపిణీ చేసినట్లు వ్యవసాయ శాఖాధికారులు తెలిపారు. మిగిలిన అన్ని పంచాతీయల్లోనూ రైతు సేవా కేంద్రాల ద్వారా మలివిడతలో పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

ఏటా డీఎస్సీ నిర్వహిస్తాం

ఎమ్మెల్యే అమరనాథరెడ్డి



పలమనేరు, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి) : నిరుద్యోగ యువతకు ఎన్నికల ముందు మాట ఇచ్చిన ప్రకారం 16347 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహించామని పలమనేరు ఎమ్మెల్యే అమర నాథరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ ఈడబ్ల్యూఎస్, దివ్యాంగ అభ్యర్థులకు వయస్సు మినహాయింపు ఇచ్చి వారికి అండగా నిలిచామని పేర్కొన్నారు. ఇక ప్రతిఏటా మెగా డీఎస్సీ నిర్వహించి యువ ఉపాధ్యాయులతో విద్యారంగాన్ని దేశంలోనే తొలిస్థానంలో నిలబెడతామని స్పష్టంచేశారు. యువత బాగుపడటం ఇష్టంలేని జగన్మోహన్‌రెడ్డి మెగా డీఎస్సీని అడ్డుకునేందుకు 24కేసులు వేయించారని ఆరోపించారు. వాటన్నింటిని అధిగమించి మెగా డిఎస్సీ ప్రక్రియను పూర్తిచేసిన ఘనత విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌కే దక్కుతుందని తెలియజేశారు. చంద్రబాబు తన 14 ఏళ్ల ముఖ్యమంత్రి హోదాలో లక్షా 80వేలకు పైగా పోస్టులు భర్తీచేసి చరిత్ర సృష్టించారని ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులలో అధిక శాతం ఆయన హయాంలో ఉద్యోగాలు పొందిన వారేనని వివరించారు.

మట్టి వినాయక ప్రతిమనే పూజించండి : ఎస్పీ

చిత్తూరు అర్బన్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక ప్రతిమనే పూజించాలని ప్రజలను ఎస్పీ మణికంఠ కోరారు. జిల్లా ప్రజలకు, పోలీసు కుటుంబాలకు వినాయక చవితి శుభాకాంక్షలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

గంబూసియా చేపలతో కీటకజనిత వ్యాధులకు చెక్



గంగినేని చెరువులో గంబూసియా చేప పిల్లలను వదులుతున్న అధికారులు

చిత్తూరు అర్బన్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): కీటకజనిత వ్యాధులకు గంబూసియా చేపలతో చెక్ పెట్టవచ్చని అధికారులు తెలిపారు.చిత్తూరులోని గంగినేని చెరువులో డీఎంహెచ్‌వో సుధారాణి, కమిషనర్ నరసింహప్రసాద్, జిల్లా మలేరియా నివారణాధికారి వేణుగోపాల్, ఎంహెచ్‌వో లోకేష్‌లు గంబూసియా చేప పిల్లలను మంగళవారం వదిలారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఈ చేపలు నీటిలోని దోమల లార్వాలను తిని జీవిస్తాయన్నారు. దీనివల్ల దోమల వ్యాప్తి తగ్గి.. వ్యాధులూ తగ్గుతాయని చెప్పారు. కట్టమంచి చెరువు, బండపల్లె, దుర్గానగర్ తదితర చెరువుల్లో సుమారు లక్ష గంబూసియా చేపపిల్లలను వదిలినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా నాగరాజు



నాగరాజు - శివారెడ్డి

చిత్తూరు రూరల్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా జిల్లా కార్యదర్శిగా ఉన్న నాగరాజును, జిల్లా సహాయ కార్యదర్శిగా శివారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు పార్టీ నాయకత్వం మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొంది. జిల్లా సమగ్ర అభివృద్ధికి పోరాడతామని ఎన్నికైన వారు తెలిపారు. ఈ అవకాశాన్ని కల్పించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. వీరిని పలువురు అభినందించారు.

బైక్‌నుంచి పడ్డ కార్మికురాలి మృతి



శశి (ఫైల్ ఫొటో)

విజయపురం, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): బైక్ నుంచి పడ్డ ఓ భవన నిర్మాణ కార్మికురాలు మృతి చెందారు. విజయపురం మండలంలోని కళియబాకం మిట్టకండ్రిగకు చెందిన శశి (40) భవన నిర్మాణ కార్మికురాలిగా పనిచేస్తున్నారు. మంగళవారం పని కోసం పన్నూరు సబ్‌స్టేషన్‌కు వెళుతూ.. మార్గమధ్యంలో లిఫ్ట్ అడిగి ఓ బైక్ ఎక్కింది. కళియంబాకం సమీపంలో చిత్తూరు - తచ్చూరు హైవే స్పీడ్ బ్రేకర్ వద్దకొచ్చేసరికి ఆమె అదుపుతప్పి బైక్ నుంచి కిందపడింది. తీవ్రగాయాలవడంతో నగరి ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో తిరుపతికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ మహేష్‌బాబు తెలిపారు.

యువతి అదృశ్యంపై కేసు నమోదు



రాధిక

బంగారుపాళ్యం, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): ఓ యువతి అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ప్రసాద్ మంగళవారం తెలిపారు. తవణంపల్లె మండలం దిగువమోదలపల్లెకి చెందిన వెంకటేశ్వర్లు, సుజాతల కుమార్తె రాధిక (19) తన అవ్వగారి ఊరైన బంగారుపాళ్యం మండలం తంబుగానిపల్లెకి సోమవారం వచ్చింది. తర్వాత ఇంటి వద్ద కనబడకపోవడంతో వారి తల్లిదండ్రులు చుట్టుపక్కల వెతికారు. ఆచూకీ లభించకపోవడంతో మంగళవారం యువతి తల్లి ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ఎస్ఎస్ ఏపీసీగా వెంకటరమణ కొనసాగింపు

చిత్తూరు సెంట్రల్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): జిల్లా సమగ్ర శిక్షలో అడిషనల్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ (ఎస్ఎస్ ఏపీసీ)గా వెంకటరమణ కొనసాగనున్నారు. మాతృశాఖైన కో-ఆపరేటివ్‌లో అసిస్టెంట్ రిజిస్ట్రార్ నుంచి డివిజనల్ లెవల్ కో-ఆపరేటివ్ అధికారిగా పదోన్నతి పొందిన విషయం తెలిసిందే. ఎస్ఎస్ ఏపీసీగా రిలీవ్ కావడంతోపాటు మాతృశాఖలో డీఎల్‌సీవోగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం మర్యాద పూర్వకంగా కలెక్టర్ సుమిత్ కుమార్‌ను కలిశారు. రెగ్యులర్ పోస్టుతోపాటు ఎస్ఎస్ ఏపీసీగా ఎఫ్ఏసీ కింద అదనపు బాధ్యతలు అప్పగిస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

సహకార శాఖలో బదిలీలు

చిత్తూరు కలెక్టరేట్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): ఎట్టకేలకు సహకార శాఖలో బదిలీలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఎస్ఎస్‌లో పనిచేస్తున్న వెంకటరమణ.. అసిస్టెంట్ రిజిస్ట్రార్ నుంచి డిప్యూటీ రిజిస్ట్రార్‌గా పదోన్నతి పొంది చిత్తూరు సహకార డివిజనల్ అధికారిగా నియమితులయ్యారు. తిరుపతిలో సీనియర్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న జయలక్ష్మి.. అసిస్టెంట్ రిజిస్ట్రార్‌గా పదోన్నతి పొంది చిత్తూరు డీఎల్‌సీవో కార్యాలయానికి వచ్చారు. ఇప్పటి వరకు డీసీసీబీ ఓఎస్డీగా ఉన్న నారాయణమ్మను జిల్లా సహకార అకౌంట్స్ ఆఫీసర్‌గా బదిలీ చేశారు. ఇక్కడ పనిచేస్తున్న బ్రహ్మానందరెడ్డి.. తిరుపతి బదిలీ అయ్యారు.

11 బార్లకు 8 దరఖాస్తులు

చిత్తూరు సిటీ, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): బార్ లైసెన్స్‌ల దరఖాస్తు గడువు ఈనెల 29వ తేదీవరకు పొడిగిస్తున్నట్లు ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 18వ తేదీన జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేయనున్న 11 బార్లకు దరఖాస్తులు ఆహ్వానించింది. మంగళవారం సాయంత్రం ఐదు గంటలవరకు దరఖాస్తుల స్వీకరణకు గడువు విధించింది. ఇప్పటి వరకు 11 బార్లకు కేవలం ఎనిమిది దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. రాష్ట్ర వ్యాప్తంగా బార్ల ఏర్పాటుకు మద్యం వ్యాపారులు ఆసక్తి చూపకపోవడంతో ప్రభుత్వం ఆశించిన మేరకు దరఖాస్తులు రాలేదు. ఈ క్రమంలో ఈనెల 29వ తేదీ సాయంత్రం ఆరు గంటలవరకు దరఖాస్తుల స్వీకరణకు గడువు పొడిగించింది. 30వ తేదీ ఉదయం ఎనిమిది గంటలకు కలెక్టరేట్‌లోని డీఆర్‌డీఏ మీటింగ్ హాల్‌లో లాటరీ ద్వారా బార్ల కేటాయింపు ఉంటుంది.





జనంతో కిక్కిరిసిన చర్చివీధి - 75 దొడ్డిపల్లెలో 40 అడుగుల గణపతి విగ్రహం



పూజా సామగ్రి కొనుగోలు చేస్తున్న జనం



డీఐ రోడ్డులో శివశక్తి వినాయక ఉత్సవ మండపం వద్ద విద్యుద్దీపాలంకరణ

చిత్తూరులో 'చవితి' సందడి

చిత్తూరు కల్చరల్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): చిత్తూరు నగరంలో మంగళవారం వినాయక చవితి సందడి నెలకొంది. చర్చివీధితోపాటు ప్రధాన ప్రాంతాలన్నీ వినాయక ప్రతిమలు, పూజా సామగ్రి కొనుగోళ్లకు వచ్చిన జనంతో కిక్కిరిశాయి. పలు ప్రాంతాల్లో దాతలు, ప్రజా ప్రతినిధులు.. మట్టి వినాయక ప్రతిమలను జనానికి వితరణ చేశారు.



మట్టి వినాయక ప్రతిమలను కొనుగోలు చేస్తున్న మహిళలు

కాణిపాక బ్రహ్మోత్సవాలపై డ్రోన్ల పర్యవేక్షణ

నేడు అంతరాలయ దర్శనం రద్దు - సమీక్షా సమావేశంలో కలెక్టర్

ఐరాల(కాణిపాకం), ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకంలో నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలపై 24గంటలూ డ్రోన్ కెమెరాల పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశించారు.కాణిపాక ఆలయ సమావేశ మందిరంలో ఎస్పీ మణికంఠ, ఈవో పెంచల కిషోర్ తదితరులతో మంగళవారం సమీక్షా సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ వేలసంఖ్యలో భక్తులు ఆలయానికి విచ్చేనున్నందున అంతరాలయ దర్శనాన్ని రద్దు చేస్తున్నట్లు తెలిపారు.ఆలయ పరిసరాల్లో ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక డీఎస్పీ, పోలీసు సిబ్బంది, హోంగార్డులను నియమించినట్లు తెలిపారు. ఆలయ ప్రాంగణం, సుపథ మండపం, పుష్కరిణి,పార్కింగ్,బస్టాండ్,కల్యాణ కట్ట వద్ద పటిష్టమైన భద్రతను కల్పిస్తున్నట్లు తెలిపారు.ఆలయ ఆధ్వర్యంలో సీసీ టీవీల ద్వారా నిరంతరం భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తామన్నారు. హెల్ప్ డెస్కు ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ రూం ద్వారా పర్యవేక్షిస్తుంటారన్నారు. చిత్తూరు ఆర్డీవో ఆధ్వర్యంలో ప్రోటోకాల్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఆర్టీసీ సహకారంతో అదనపు బస్సులను తిరుపతి,చిత్తూరు నుంచి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వేల సంఖ్యలో భక్తులు విచ్చేయనున్నందున 21 రోజుల పాటు కాణిపాకంలో ఎక్కడ కానీ పారిశుధ్యం లోపించకుండా చూడాలన్నారు. అక్కడక్కడ మొబైల్ మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని సూచించారు. నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలో తెప్పోత్సవానికి ఏర్పాట్లు చేపట్టాలన్నారు. చవితి రోజైన బుధవారం స్వామివారికి దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పిస్తున్నందున జాగ్రత్తగా ప్రోటోకాల్ పాటించాలన్నారు.అసిస్టెంట్ కలెక్టర్ నరేంద్ర పాడల్, ఆర్డీవో శ్రీనివాసులు, ఏఈవోలు రవీంద్రబాబు, ఎస్వీ కృష్ణారెడ్డి, ధనపాల్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీ ప్రకారం మెగా డీఎస్సీ నిర్వహణ

- టీడీపీ నాయకులు



మీడియాతో మాట్లాడుతున్న టీడీపీ నేతలు

చిత్తూరు సిటీ, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం మెగా డీఎస్సీని సమర్థవంతంగా నిర్వహించారని టీడీపీ నాయకులు తెలిపారు. మంగళవారం స్థానిక లక్ష్మీనగర్ కాలనీలో చిత్తూరు ఎమ్మెల్యే జగన్మోహన్, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీ మోహన్, జిల్లా పార్టీ కార్యాలయంలో చిత్తూరు పార్లమెంటు అధ్యక్షుడు సీఆర్ రాజన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు తదితరులు వేర్వేరుగా విలేకరుల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. యువతకు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం పారదర్శకంగా మెగా డీఎస్సీ నిర్వహించిందన్నారు. మెగా డీఎస్సీ ఆపడానికి మాజీ సీఎం జగన్.. 24 కేసులు పెట్టించారని విమర్శించారు. అవన్నీ తట్టుకుని డీఎస్సీ నిర్వహించిన ఘనత విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌కు దక్కిందన్నారు. సీఎం చంద్రబాబు 14 ఏళ్ల పాలనతో 13 డీఎస్సీలు నిర్వహించి 1,80,208 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశారని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం.. గురువులను మద్యం దుకాణాల ముందు కాపలాదారులుగా ఉంచి మానసిక క్షోభకు గురి చేసిందని మండిపడ్డారు. విపక్ష పార్టీగా వైసీపీ ఉండటం రాష్ట్ర ప్రజల దురదృష్టమన్నారు.నేతలు కోదండయాదవ్, మోహన్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

రేపటినుంచి డీఎస్సీ అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన

చిత్తూరులో రెండు కేంద్రాల ఏర్పాటు: డీఈవో వరలక్ష్మి



చిత్తూరు సెంట్రల్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): మెగా డీఎస్సీ-2025 అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన గురువారం ఉదయం తొమ్మిది గంటల నుంచి ప్రారంభం కానుందని డీఈవో వరలక్ష్మి తెలిపారు. పరిశీలన కోసం చిత్తూరులో రెండు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. తన చాంబర్‌లో మంగళవారం మీడియాకు మరిన్ని వివరాలు తెలియజేశారు. ఆమె మాటల్లోనే.. ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రాతిపదికన 1478 టీచర్ పోస్టులు భర్తీ చేయనున్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే రాష్ట్ర విద్యాశాఖ మెరిట్ జాబితా విడుదల చేసింది. అభ్యర్థుల లాగిన్‌కు ధ్రువీకరణ పత్రాల పరిశీలన వివరాలను పంపింది. తిరుపతి రోడ్డులోని ముత్తిరేవుల సమీపంలోని శ్రీవెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల (ఎస్వీ సెట్), మురకంబట్టులోని అపోలో విశ్వవిద్యాలయాన్ని ధ్రువీకరణ పత్రాల పరిశీలన కేంద్రాలుగా ఎంపిక చేశాం. పరిశీలనకు జిల్లా విద్యాశాఖ, రెవెన్యూ డీటీ, మండల ఇన్ఫర్మేషన్ సిస్టమ్, ఇతర లైనింగ్ శాఖల సంయుక్తంగా 110 మందితో 30 బృందాలు ఏర్పాటయ్యాయి. అపోలోలో 15, ఎస్వీసెట్‌లో 15 బృందాలు ఉంటాయి. పర్యవేక్షణకు పది బృందాలు నియమించాం. అభ్యర్థులు వెబ్ సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న వెరిఫికేషన్ కాల్ లెటర్‌తోపాటు ఇప్పటికే డీఎస్సీ సైట్‌లో అప్‌లోడ్ చేసిన ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాల, ఐదు పాస్‌పోర్టుసైజ్ ఫొటోలతో పరిశీలనకు హాజరు కావాలి. ధ్రువీకరణ పత్రాల మూడు సెట్ల జెరాక్స్ కాపీలను ఒక ఫోల్డర్‌లో భద్రపరచి, హాల్ టికెట్ నెంబరు, పేరు రాసి సమర్పించాలి. ఫిజికల్ హ్యాండీ క్యాప్డ్ కేటగిరీ అభ్యర్థులకు రాష్ట్ర ప్రభుత్వం సిఫార్సు చేసిన రాష్ట్రంలోని ఆయా లైనింగ్ హాస్పిటల్‌లో పరీక్షలు చేయించేందుకు తగిన ఏర్పాట్లు చేశాం. ఎవరైనా అభ్యర్థులు నకిలీ/తప్పుడు ధ్రువపత్రాలు సమర్పించారని తేలితే, క్రిమినల్ చర్యలు తీసుకోనున్నాం.. అని డీఈవో హెచ్చరించారు.

మినీ లారీని ఢీకొన్న కారు

ఒకరి దుర్మరణం, ఎనిమిది మందికి గాయాలు



మృతి చెందిన వినోద్‌కుమార్ - నుజ్జయిన కారులోనే ఇరుక్కుపోయిన వినోద్‌కుమార్

బంగారుపాళ్యం, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): మినీ లారీని కారు ఢీకొన్న ప్రమాదంలో ఒకరు దుర్మరణం చెందారు. ఎనిమిది మందికి గాయాలయ్యాయి. సీఐ శ్రీనివాసులు తెలిపిన వివరాల మేరకు.. వేలూరుకు చెందిన సుల్తాన్ బాషా, షాహీన్, బషీరాబీ, నస్రీన్ పర్వీన్, నజీరా, రాకీ, అఫ్రోజ్, కారు డ్రైవర్ బాలమురళీకృష్ణ, ఫొటోగ్రాఫర్ వినోద్ కుమార్ (45)లు బెంగళూరులో జరిగిన వివాహానికి వెళ్లారు. తిరిగి కారులో బయల్దేరారు. చెన్నై - బెంగళూరు జాతీయ రహదారిలో బంగారుపాళ్యం మండలం మొగిలి ఘాట్‌లోని దొరచెరువు వద్దకొచ్చేసరికి మంగళవారం వేకువజామున ముందు వెళుతున్న మినీ లారీని వీరి కారు వెనుకనుంచి వేగంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో వినోద్ కుమార్ కారులోనే ఇరుక్కుపోయి తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. మిగిలిన ఎనిమిది మంది స్వల్ప గాయాలతో బయపడ్డారు. క్షతగాత్రులను పలమనేరు ప్రభుత్వ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. మెరుగైన వైద్య నిమిత్తం వేలూరు సీఎంసీకి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

మంగళపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలకు అరుదైన గౌరవం



ఎమ్మెల్యే మురళీమోహన్ నుంచి ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న హెచ్ఎం రాజ్యలక్ష్మి తదితరులు

బంగారుపాళ్యం, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): మంగళ విద్యావాణి మాసపత్రికను నడుపుతున్న మంగళపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలకు యూఎస్ వరల్డ్ బుక్ రికార్డులో చోటు దక్కింది. దీనికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాన్ని చిత్తూరులో మంగళవారం పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ ద్వారా హెచ్ఎం రాజ్యలక్ష్మి, పూర్వ హెచ్ఎం లలిత, ఏపీ మ్యాథ్స్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అరుణశివప్రసాద్ అందుకున్నారు. ఉపాధ్యాయులు పిళ్ళారప్ప, భారతి, రవీంద్రారెడ్డి, రమాదేవి, అమర్‌నాథ్‌రెడ్డి, టీచర్లు సుధాకర్, విజయ్, హరీష్, జేవీవీ జిల్లా ఉపాధ్యక్షురాలు జయంతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ రికార్డు రావడంపై వెనుక ఉపాధ్యాయుల బృందం శ్రమ ఎంతో ఉందని ప్రశంసించారు. టీడీపీ మండల అధ్యక్షుడు ఎస్పీ ధరణీప్రసాద్ మాట్లాడుతూ.. తాజా మాసపత్రికకు అయ్యే ఖర్చును తాను భరిస్తానని తెలిపారు.

మట్టి రవాణాపై హంగామా

- స్పందించిన ఎమ్మెల్యే, తహసీల్దార్

శ్రీరంగరాజపురం, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): శ్రీరంగరాజపురం మండలంలోని 52.కనికాపురం సమీపంలోని కమ్మరాయలగుట్టలో మట్టి తరలిస్తున్నారనే సమాచారంతో మంగళవారం వీఆర్వో భరణి అక్కడికి వెళ్లి టిప్పర్లను నిలిపేశారు. అనుమతి పత్రాలను చూపించాలని అడిగారు. మైనింగ్ అధికారుల నుంచి అనుమతి ఉందని అక్కడి వర్కర్లు వీఆర్వోకు బదులిచ్చారు.అనుమతి పత్రాలు చూపించాక పనులు చేసుకోమని అక్కడి యంత్రాలను నిలిపేశారు.ఈ విషయంగా తహసీల్దార్ లోకనాథపిళ్లైను వివరణ కోరగా.. 'చిత్తూరు- తచ్చూరు హైవే నిర్మాణానికి 1.50 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి అవసరమని గతంలో మైనింగ్ అధికారులు దరఖాస్తు చేసుకున్నారు. 30 వేల క్యూబిక్ మీటర్లకు అనుమతిస్తూ ఎన్‌వోసీని మైనింగ్ అధికారులకు ఇచ్చాం. కమ్మరాయలగుట్టలో మట్టి తరలిస్తున్నవారు మైనింగ్ అధికారుల నుంచి అనుమతి తీసుకున్నారా.. లేదా.. అనే విషయం తెలియాల్సి ఉంది. అనుమతి తీసుకుని ఉంటే మట్టి తరలించుకోవచ్చు. లేదంటే చర్యలు తీసుకుంటాం.'అన్నారు. ఇదిలా ఉండగా, కమ్మరాయలగుట్టలో అక్రమంగా మట్టి తరలిస్తున్నారని సోషల్ మీడియాలో ప్రచారం జరగడంతో ఎమ్మెల్యే థామస్ స్పందించారు.మంగళవారం వాయిస్ రికార్డింగ్‌ను విడుదల చేశారు. 'చిత్తూరు- తచ్చూరు హైవే కోసం ఆ మట్టిని వాడుకుంటున్నారు. అక్రమంగా తమిళనాడుకు తరలిస్తున్నారని తప్పుడు ప్రచారం చేయొద్దు' అని కోరారు.

గోసంరక్షణ ట్రస్టుకు రూ.3 లక్షల వితరణ



దాతలకు రసీదు అందజేస్తున్న వాసు

ఐరాల(కాణిపాకం), ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): కాణిపాక వరసిద్ధుడి ఆలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గోసంరక్షణ ట్రస్టుకు కైకలూరుకు చెందిన మాధవి కుటుంబ సభ్యులు మంగళవారం రూ.3,00,000, బెంగళూరు చెందిన బాబు రూ.1,00,116 విరాళంగా అందించారు. దాతలను సూపరింటెండెంట్ వాసు ఆలయ మర్యాదలతో ఆహ్వానించి స్వామి దర్శన ఏర్పాట్లు చేశారు. ఆలయ ఇన్‌స్పెక్టర్ బాలాజీరాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణంలో 'విజిలెన్స్' తనిఖీలు



తవణంపల్లెలోని ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న సీఐ చంద్రశేఖర్ తదితరులు

తవణంపల్లె, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): తవణంపల్లెలోని ఎరువుల దుకాణాన్ని విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. యూరియా తీసుకున్న రైతులకు ఫోన్ చేసి నిర్ధారించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏవో ప్రవీణ్, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ రాక

తిరుపతి(కలెక్టరేట్), ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): మహారాష్ట్ర గవర్నర్, ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ బుధవారం రానున్నారు. ఉదయం 10.30గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుని రోడ్డు మార్గాన బయలుదేరి 11.30గంటలకు తిరుచానూరులోని పద్మావతి అమ్మవారిని దర్శించుకోనున్నారు. 12.15గంటలకు తిరుమల పద్మావతి అతిథిగృహానికి చేరుకుని శ్రీవారిని దర్శించుకోనున్నారు రాత్రి అక్కడ బస చేసి గురువారం ఉదయం 11.10గంటలకు రేణిగుంట విమాశ్రయం చేరుకుని ముంబయి వెళ్లనున్నారు.

ఏపీఆర్‌సెట్ కన్వీనర్‌గా సురేంద్రబాబు



తిరుపతి, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): ఏపీఆర్‌సెట్ కన్వీనర్‌గా ఎస్వీయూ లైబ్రరీ సైన్స్ ప్రొఫెసర్ కొంగర సురేంద్రబాబు నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మెన్ నియామక ఉత్తర్వులు వెలువరించారు. సురేంద్రబాబును ఎస్వీయూ వీసీ ప్రొఫెసర్ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడులు అభినందించారు. సురేంద్రబాబు ప్రస్తుతం ఎస్వీయూ సెంట్రల్ లైబ్రరీ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. బెస్ట్ లైబ్రేరియన్ అవార్డును పొందారు. పరీక్షల విభాగం డీన్‌గానూ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆయన పర్యవేక్షణలో 22 పీహెచ్‌డీ, 7 ఎంఫిల్ డిగ్రీలు పూర్తయ్యాయి. 38 పరిశోధనా వ్యాసాలు, 2 పుస్తకాలు రూపొందించారు.

విద్యుత్ షాక్‌తో చిన్నారికి అస్వస్థత

చౌడేపల్లె, ఆగస్టు26(ఆంధ్రజ్యోతి): విద్యుత్ షాక్‌తో ఓ చిన్నారి అస్వస్థతకు గురైంది. ఈ సంఘటన చౌడేపల్లె మండలంలో మంగళ వారం జరిగింది. కుటుంబసభ్యుల కథనం మేరకు.. మండలంలోని కాటిపేరి పంచాయతీ గిరిజాపురంలో వినాయక చవితి పండుగకు చిన్నారి నవ్య(10) అమ్మమ్మ ఇంటికి వచ్చింది. సాయంత్రం మిద్దెపై ఆడుకుంటూ ఉండగా మిద్దెపై ఉన్న కరంటు తీగలు పాపకు తగలడంతో షాక్‌కు గురైంది. వెంటనే కుటుంబసభ్యులు పుంగనూరు ఏరియా ఆస్పత్రికి తరలించారు.

'లక్ష'ణంగా స్త్రీశక్తి వినియోగం

తిరుపతి(ఆర్టీసీ), ఆగస్టు 26(ఆంధ్రజ్యోతి): స్త్రీశక్తి పథకం ప్రవేశపెట్టిన పదో రోజున తిరుపతి జిల్లా వ్యాప్తంగా లక్ష మందికిపైగా ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించారు. ప్రయాణికుల్లో 1,04,810 మంది మహిళలు, 1,101మంది బాలికలు ఉన్నారు. డిపోల వారీగా... 14,399 (గూడూరు), 8,197 (మంగళం), 12,882 (పుత్తూరు), 12,898 (సత్యవేడు), 11,721 (శ్రీకాళహస్తి), 8,201 (సూళ్లూరుపేట), 10,652 (తిరుపతి), 14,107 (వెంకటగిరి), 12854 (వాకాడు) మంది ఒక్కరోజే స్త్రీశక్తి పథకాన్ని వినియోగించుకున్నారు. కాగా జిల్లా వ్యాప్తంగా టిక్కెట్ తీసుకుని 1,16,010 మంది బస్సులెక్కారు. వీరి ద్వారా రూ. 1.3కోట్లు రాబడి లభించింది.


క్యాంపస్ ప్లేస్‌మెంట్ల సాధనలో నెం.1.. సంస్థ
వేల సంఖ్యలో MNC లలో (TCS, CTS, WIPRO, INFOSYS, ACCENTURE, TECHMAHINDRA etc.) ఉద్యోగాలను అందించిన సంస్థ విజయం..
చిత్తూరు జిల్లా ప్రజలకు, విద్యార్థినీ విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు, మా శ్రేయోభిలాషులకు వినాయక చవితి శుభాకాంక్షలు
ENGINEERING COLLEGE
from VIJAYAM Group Caring for value based quality education
VIJAYAM
INSTITUTE OF TECHNOLOGY
(Approved by AICTE, New Delhi, Affiliated to JNTUA Ananthapuramu.)
B.Tech Programs Offered
CSE
AI&DS
ECE
EEE
COUNSELLING CODE
VJAM
VIJAYAM
BUSINESS SCHOOL
MBA
MCA
PHYSICS LAB
CHEMISTRY LAB
COMMUNICATIVE LAB
COMPUTER LAB
BASIC ELECTRICAL LAB
LIBRARY
SMART CLASS ROOMS
FEW MANAGEMENT QUOTA SEATS AVAILABLE
CONTACT : 9347732636, 9392971487.
ఉత్తమమైన విద్యకి ఉన్నతమైన మార్గం...
A+ NAAC
AICTE
UGC
డిగ్రీ కళాశాల
AUTONOMOUS
2024 -25 Total MNC JOBS
461
Till Date
PROGRAMS OFFERED
B.C.A | B.C.A. (AI) | B.B.A | B.Com - CA | BHM
B.Sc (CS + Maths), | B.Sc (DS + Statistics) | B.Sc (BIO TECH + Computers)
New Courses From 2025-26
B.Sc - Quantum Technology + Physics
B.Sc - Artificial Intelligence + Electronics
ADVANCED TECHNOLOGY : AI, DS, ML, BIG DATA, PYTHON, SAP ETC...
Bus Facility
Hostel Facility Available
విజయం విద్యా సంస్థలు
STATE BOARD SCHOOL
CBSE SCHOOL & Dr.VIIT
JUNIOR - BOYS CAMPUS
JUNIOR - GIRLS CAMPUS
20-49, Naidu Buildings, Mittoor, Chittoor. Contact : 08572 – 230145, 236328.

గ్రామాలను అభివృద్ధి చేస్తాం: ఎమ్మెల్యే

ఐరాల, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): గ్రామాలను అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే మురళీమోహన్ అన్నారు. మంగళవారం నాంపల్లెలో రూ.15 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. అనంతరం అక్కడున్న పాఠశాలకెళ్లి విద్యార్థులతో ముచ్చటించారు. సర్పంచులు స్వర్ణ, లోకేష్, టీడీపీ మండల అధ్యక్షుడు హరిబాబునాయుడు, నియోజకవర్గ పోల్ మేనేజ్‌మెంట్ కన్వీనర్ గిరిధర్‌బాబు, నాయకులు మణినాయుడు, మధుసూదన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అడ్డుకుందాం


సమావేశంలో మాట్లాడుతున్న భారతి

వెదురుకుప్పం, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): బాల్య వివాహాలను అడ్డుకుందామని డీఎల్ఎస్ఏ సెక్రటరీ ఎంఎస్ భారతి సూచించారు. మంగళవారం కార్వేటినగరం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో ఆమె ప్రసంగించారు. బాల్య వివాహాలతో కలిగే అనర్థాలను తెలియజేశారు. ఉద్యోగులు, విద్యార్థులు హాజరయ్యారు.

టీడీపీ నేత కుమారుడికి నివాళి

గంగాధరనెల్లూరు, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): ఆవలకొండకు చెందిన టీడీపీ బూత్ కమిటీ కన్వీనర్ ఫెరోజ్ అలీ కుమారుడు ఆదిల్ అబ్బాస్ (19) రెండ్రోజులుగా జ్వరంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందాడు. టీడీపీ నేతలు ఎర్రగుంట్ల కృష్ణమనాయుడు, యంప్రాల వెంకటేశులునాయుడు, నియాజ్‌అలీ, నరసింహులునాయుడు, అత్తేహర్ అలీ, నీరజాక్షులురెడ్డి, దేవపల్లి కిరణ్‌నాయుడు, శాంతకుమార్, లోకనాధం యాదవ్, కండిగ శంకర్, సగికుమార్‌లు మృతదేహం వద్ద నివాళి అర్పించారు.

డీసీసీబీ రుణాలపై అవగాహన

గుడిపాల, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): డీసీసీబీలో ఇచ్చే రుణాలపై మంగళవారం సింగిల్‌విండో కార్యాలయంలో ఖాతాదారులకు అవగాహన కల్పించారు. సింగిల్‌విండో అధ్యక్షులు ప్రతాప్‌నాయుడు, డీసీసీబీ డిప్యూటీ జనరల్ మేనేజర్ చలపతి మాట్లాడుతూ.. 12శాతం వడ్డీతో రూ.50వేల నుంచి రూ.3లక్షల వరకు డీసీసీబీలో రైతులకు రుణాలను ఇస్తారని చెప్పారు. గిరింపేట బీఎం రఘుబాబు, సూపర్‌వైజర్ ధనంజయ రెడ్డి, సీఈవో పట్టాభి, డైరెక్టర్లు హరిప్రసాద్, శెల్వినాథన్ పాల్గొన్నారు.



రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

నగరి: రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని డీసీసీబీ నోడల్ ఆఫీసర్ మహ్మద్ బేగ్ పిలుపునిచ్చారు. పీఏసీఎస్‌లో రైతులతో మంగళవారం జరిగిన సమావేశంలో ప్రసంగించారు. డీసీసీబీ బీఎం విజయభాస్కర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ బాలాజీ, సీఈవో తులసిపిళ్లై, మాజీ చైర్మన్ సురేష్‌నాయుడు, డైరెక్టర్ జవహర్‌రెడ్డి పాల్గొన్నారు.

అపర భగీరథుడు చంద్రబాబు: టీడీపీ

చిత్తూరు సిటీ, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): కుప్పానికి కృష్ణా జలాలను తీసుకొచ్చిన అపర భగీరథుడు సీఎం చంద్రబాబు అని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధులు సురేంద్రకుమార్, సప్తగిరి ప్రసాద్ తెలిపారు. వారు వేర్వేరుగా మంగళవారం మీడియాతో మాట్లాడారు. కృష్ణా జలాల రాకతో రైతులంతా సంతోషంగా సంబరాలు చేసుకుంటున్నారన్నారు. ధరణి ప్రకాష్, యువరాజులు నాయుడు, శామ్ తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్రవాహనం ఢీకొని వృద్ధుడికి తీవ్రగాయాలు

గుడిపాల, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ఓ వృద్ధుడు తీవ్రంగా గాయపడ్డాడు. 190 రామాపురానికి చెందిన మునస్వామి(84) మంగళవారం ప్రభుత్వాస్పత్రి సమీపంలో రోడ్డు దాటుతుండగా వేలూరు నుంచి చిత్తూరు వైపు వస్తున్న ద్విచక్రవాహనం ఢీకొంది.. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ వృద్ధుడిని గుడిపాల ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు. పరిస్థితి విషమించడంతో చిత్తూరు ప్రభుత్వాస్పత్రికి, ఆ తర్వాత తిరుపతి రుయాస్పత్రికి తరలించారు. ఎస్ఐ రామ్మోహన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

టీడీపీ నేత పాడె మోసిన ఎమ్మెల్యే



విజయపురం, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): క్షూరికాపురంలో మాజీ టీడీపీ మండల అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రాజు మృతి చెందిన విషయం తెలిసిందే. మంగళవారం అంత్యక్రియలు జరగ్గా.. పాడెను ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్, చిత్తూరు పార్లమెంటు టీడీపీ అధికార ప్రతినిధి చినబాబు మోసారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చిలకం ఈశ్వర్‌ప్రసాద్, టీడీపీ బీసీ సెల్ అధికార ప్రతినిధి చుక్కా ధనుంజయయాదవ్, చిత్తూరు పార్లమెంటు పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి బాలసుబ్రహ్మణ్యంరాజు, మండల అధ్యక్షుడు రమేష్‌రాజు, ప్రధాన కార్యదర్శి బాబు యాదవ్, జగన్నాథపురం సర్పంచ్ రాణినారాయణరాజు, మాజీ ఎంపీటీసీ గజేంద్రనాయుడు పాల్గొన్నారు.

మట్టి వినాయక ప్రతిమలను పూజించండి

• మేయర్ అముద

చిత్తూరు అర్బన్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): నగర ప్రజలు మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని మేయర్ అముద పిలుపునిచ్చారు. మంగళవారం నగరపాలక కార్యాలయంలో పర్యావరణ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయక విగ్రహాలను కమిషనర్ నరసింహ ప్రసాద్‌తో కలిసి ఉద్యోగులకు పంపిణీ చేశారు. కమిషనర్ మాట్లాడుతూ.. వినాయక విగ్రహాల నిమజ్జనానికి కట్టమంచి చెరువు వద్ద ఏర్పాట్లను పూర్తి చేశామన్నారు.


నగరిలో పూజాసామగ్రి కొనుగోలు చేస్తున్న మహిళలు

ఎంహెచ్‌వో లోకేష్, సిబ్బంది పాల్గొన్నారు.

నగరి: పట్టణ పరిధిలోని కీలపట్టులో వినాయక చవితి సందడి నెలకొంది. వినాయక ప్రతిమలు, పూజా సామగ్రి కొనుగోలుకు మంగళవారం మధ్యాహ్నం నుంచే గ్రామీణ ప్రాంతాల నుంచి జనం తరలివచ్చారు. మార్కెట్‌లో రద్దీ వాతావరణం నెలకొంది. ●నగరి ఒకటి, మూడో వార్డులోని వారికి వినాయక విగ్రహం, పూజాసామగ్రి కొనుగోలుకు వినాయక చవితి కానుకను టీడీపీ నాయకులు చలపతి, లత పంపిణీ చేశారు. ఒక్కో వార్డుకు రూ.5వేల చొప్పున అందజేశారు. ● మట్టి వినాయక ప్రతిమలను తయారుచేసి.. మంగళవారం ముందస్తు 'చవితి' వేడుకలు జరుపుకున్న మూలనత్తం ప్రాథమిక పాఠశాల విద్యార్థులను ఎంఈవో శ్రీదేవి ప్రశంసించారు.

ముందస్తు వేడుకలు

చిత్తూరు సెంట్రల్: నగరంలోని పలు పాఠశాలల్లో ముందస్తు వినాయక చవితి వేడుకలు మంగళవారం నిర్వహించారు. బృందావన్ సీనియర్ సెకండరీ స్కూల్లో వ్యవస్థాపకురాలు శైలజకుమారి, డైరెక్టర్ ప్రియతేజ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. గిరింపేటలోని దేవి స్కూల్లో కరస్పాండెంట్ ప్రసాద్ అధ్యక్షతన వేడుకలు జరిగాయి.


మట్టి వినాయక ప్రతిమతో కమిషనర్ నరసింహప్రసాద్, మేయర్ అముద


వినాయకుడి వేషధారణలో బృందావన్ స్కూల్ విద్యార్థులు

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత


విద్యార్థినికి గణేశుడి ప్రతిమను అందజేస్తున్న ఎమ్మెల్యే మురళీమోహన్

తవణంపల్లె, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఎమ్మెల్యే మురళీమోహన్ అన్నారు. మంగళవారం అరగొండ బాలుర జడ్పీ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు మట్టి వినాయక ప్రతిమలను ఆయన పంపిణీ చేశారు. టీడీపీ మండల అధ్యక్షుడు వెంకటేష్ చౌదరి, బంగారుపాళ్యం మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్‌నాయుడు, క్లస్టర్ ఇన్‌చార్జి సునీల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మట్టి గణేశుడి ప్రతిమల పంపిణీ

చిత్తూరు కల్చరల్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): ఏపీ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో నగరంలోని గాంధీ సర్కిల్ వద్ద మంగళవారం మట్టి వినాయక ప్రతిమతో ఓ స్టాల్‌ను ఏర్పాటు చేశారు. అనంతరం ప్రజలకు పర్యావరణ ఇంజనీర్ సీహెచ్ రాజశేఖర్, ఏపీ కాలుష్య మండలి బోర్డు సభ్యుడు ఎన్.నాగేశ్వరరాజు కలిసి మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు. అందరూ మట్టి ప్రతిమలను పూజించాలని సూచించే వాల్ పోస్టర్ ఆవిష్కరించారు.


స్టాల్‌ను ప్రారంభిస్తున్న నాగేశ్వరరాజు, రాజశేఖర్ తదితరులు

పారిశుధ్యం లోపిస్తే చర్యలు

గుడిపాల, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలో ఎక్కడైనా పారిశుధ్యం లోపిస్తే చర్యలు తప్పవని ఎంపీడీవో శిరీష హెచ్చరించారు. మంగళవారం కిలారిపల్లెలో పర్యటించి, ప్రమాదకరంగా ఉన్న చెట్టును తొలగించారు. డిప్యూటీ ఎంపీడీవో కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I,**G ESWARI**(existing name of Mother as per Service records) is the mother of No.2615337K, Rank: LANCE HAVALDAR,**G DILLIMANI,** presently residing at H.No.4-26, Peddadalavai Palli(V),Nara haripeta(P),Gudipala(M), Chittoor District, AP-517132 have changed my name from **G ESWARI**(exsting name of Mother as per Service records) to **G ESWARAMMA**(Proposed New Name of Mother)



ఎమ్మెల్యే జగన్మోహన్‌కు సన్మానం



చిత్తూరు కల్చరల్, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): వినాయక చవితి ఉత్సవాలకు ప్రభుత్వం ఉచితంగా అనుమతులు ఇవ్వడంపై నగర గణేశ ఉత్సవ కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఎమ్మెల్యే జగన్మోహన్‌ను ఆయన కార్యాలయంలో సత్కరించారు. సభ్యులు తోటపాళెం వెంకటేష్, షణ్ముగం, మధుసూదన్, జయచంద్ర, జ్యోతిబాబు, అట్లూరి శ్రీనివాసులు, హేమంత్‌చౌదరి, రెడ్డి మస్తాన్, చైత్రేష్ రెడ్డి, రాజా బాలాజీ పాల్గొన్నారు.

నీటి వృథాను అరికడతాం: పెనుమూరు ఏఎంసీ చైర్మన్


వృథాగా పోతున్న నీటిని పరిశీలిస్తున్న కృష్ణమనాయుడు తదితరులు

గంగాధరనెల్లూరు, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): తూగుండ్రం చెరువు మొరవ కట్టలో తెగినచోట తాత్కాలికంగా ఇసుక బస్తాలు వేసి నీటి వృథాను అరికడతామని పెనుమూరు ఏఎంసీ చైర్మన్ ఎర్రగుంట్ల కృష్ణమనాయుడు తెలిపారు. చెరువును పలువురు టీడీపీ నేతలు, ఇరిగేషన్ శాఖ ఏఈ భాస్కర్‌రెడ్డితో కలిసి మంగళవారం ఆయన పరిశీలించారు. పది రోజుల తర్వాత చెరువు మొరవకట్ట పటిష్ఠతను పక్కాగా పనులు చేయించనున్నట్లు చెప్పారు. తూగుండ్రం చెరువు నీటిసంఘం అధ్యక్షుడు యంప్రాల వెంకటేశులు నాయుడు, టీడీపీ నేతలు నరసింహులునాయుడు, నీరజాక్షులురెడ్డి, వెంకటేశులునాయుడు, జీవరత్నం, శాంతకుమార్, లోకనాధం యాదవ్, కండ్రిగ శంకర్, రాఘవేంద్ర, అత్తేహర్ అలీ, ఫీల్డ్ అసిస్టెంట్లు కరుణ, సురేంద్ర పాల్గొన్నారు.



'గిరి బలిజ' జీవోను రద్దు చేయాలి

శ్రీరంగరాజపురం: దొమ్మరి కులం వారిని గిరి బలిజగా పేరు మార్పు చేయడం విడ్డూరంగా ఉందని.. దీనికి సంబంధించిన జీవోను వెంటనే రద్దు చేయాలని జాతీయ కాపు సంఘం కార్యదర్శి గోపి, గంగాధర నెల్లూరు నియోజకవర్గం బలిజ సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు తహసీల్దార్ లోకనాధం పిళ్లైకి మంగళవారం వినతి పత్రమిచ్చారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

వెదురుకుప్పం: విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలని కార్వేటినగరం మండలం డీఎంపురం జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం నాదమునిరెడ్డి కోరారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మంగళవారం పాఠశాల ఆవరణంలో విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించారు.

కూరగాయల వితరణ

ఐరాల(కాణిపాకం): కాణిపాక వరసిద్ధుడి ఆలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి ఒకటిన్నర టన్ను కూరగాయలను అనంతపురం జిల్లాకు చెందిన ఓబులనాయుడు మంగళవారం ఏఈవో ఎస్వీ కృష్ణారెడ్డికి అందించారు. దాతకు స్వామి దర్శన ఏర్పాట్లను ఆలయాధికారులు చేశారు.



ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

తిరుపతి - 9703618708, 9030367786, 9703618705, 9703618710, 9985411629, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లె - 9985417476, 9848161191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596

CHANGE OF NAME

I GHANI SHOUKAT (Old Name) S/o, MOHAMMAD GANI, D.No 27-823,Telephone Colony, CHITTOOR, Chittoor Dist., A.P.,517002, I Changed my name to GHANI SHOUKATH. Hence forth i will be known as GHANI SHOUKATH.
AJT-632

WANTED

తిరుపతిలో ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీ నందు పనిచేయుటకు Junior Accountant, సెక్యూరిటీ గార్డ్స్, డ్రైవర్స్ కావలెను. సంప్ర: 97411 63131, 96763 29827.
AJT-1563

CHANGE OF NAME

I, M.GURUDEVA NAIDU S/o. M.CHINNAMMA NAIDU 19-3-1/201, SLV Residency,Postal Colony,Renigunta Road, Tirupati Town &Dt., AP- 517501, I have changed my name to MALLIDI GURUDEVA NAIDU S/o M. CHINNAMA NAIDU (New Name). Henceforth i will be known as MALLIDI GURUDEVA NAIDU S/o M.CHINNAMA NAIDU (New Name)
AJT-1568

బంగారం కొనబడును

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర:7382114647.
AJA- 246568

CHANGE OF NAME

I,VAKKAKULA MUNASWAMY (Old Name) S/o late VAKKAKULA MUNASWAMY REDDY R/O Door No:13-3-344/13A, Jabbar layout, Tirupati -517501, Andhra Pradesh. I changed my name to VAKKAKULA MUNASWAMY REDDY. Henceforth I will be known as VAKKAKULA MUNASWAMY REDDY.
AJT-1564

CHANGE OF NAME

I, T. RUTH KUMARI W/o. TURUMARLA SIMON AMRUTH KUMAR R/o.6-1-8A,Old Maternity Hospital Road, Opp Rajanna Park, East Mission Compound, TIRUPATI URBAN, TIRUPATI Dist-517501, AP. I Have changed my name to P.KUMARI RUTHA W/o T.S.AMRUTH KUMAR (New Name). Henceforth i will be known as P.KUMARI RUTHA W/o T.S.AMRUTH KUMAR (New Name)
AJT-1565

WANTED

తిరుపతి గాంధీరోడ్డులోని పారగాన్ షూ మార్ట్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన సేల్స్‌మెన్స్ కావలెను. సంప్రదించండి: 83413 20235.
AJT-633

WANTED

Wanted Teachers for Physics, Hindi Subjects and Hostel Wardens, Computer Operators for a Reputed School in S.N Puram,Tirupati. Attractive Salary. Cont: 92908 98331, 70138 81383.
AJT -1553

పాఠకులకు ముఖ్యగమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి